


వాలంటీరోపాఖ్యానం

కర్తవ్యం సినిమాలో విలన్ క్యారెక్టర్ ఫేమస్ డైలాగ్ 'నీ మీద నాకు విరక్తి కలిగింది' అన్న రీతిలో ఒక లబ్ధిదారుని మీద వాలంటీరుకు ఎందుకో విరక్తి కలిగింది. 'నావల్లనే గదా నీ అకౌంట్‌లో ఫలానా పథకం ద్వారా ఇన్ని కాసులు పడినాయి, ఆ కాసులన్నీ కక్కు ముందు..' అంటూ లబ్ధిదారునితో చాటింగ్‌లో చనువుగా బెదిరించాడు. అదేందబ్బా అని అంతే చనువుగా అడిగితే, 'ఏం జేస్తానో జూడు..' అంటా హెచ్చరికలు జారీ చేసినాడు. అక్కడితో ఆగితేగదా. ఒకరోజు రాత్రి లబ్ధిదారుని ఇంటికి నేరుగా వెళ్లిపొయ్యినాడంట. 'నీ కొడుకు రాత్రిళ్లల్లో ఎప్పుడంటే అప్పుడు వొస్తావుంటాడు. కాళ్లూసేతులూ ఇంచేస్తా.. నా.. ఏమనుకుంటా వుండాడో..'అని బెదరగొట్టేసినాడంట. దీంతో పాపం... అసలే ప్రతిపక్ష పార్టీ నాయకుల వద్ద చిరుద్యోగం చేసుకుంటున్న యువకుడైన లబ్ధిదారుడు బెదిరిపోతా వుండాడు. శాంతిపురం మండలంలోని ఓ గ్రామంలో ఇది జరిగింది. 'వాలంటీర్లు అధికార పార్టీ జట్టు అనడానికి ఇంతకన్నా రుజువు ఏంగావాలప్పా, మీరు జెప్పండి?' ఊరి జనం నోళ్లు నొక్కుకుంటా ఉండారు.

- కుప్పం

● అట్టంటనా!

షెడ్యూల్ ఎప్పుడబ్బా....

నగరి నియోజకవర్గంలోని వైసీపీ క్యాడర్‌కు విచిత్రమైన కష్టం వచ్చిపడింది.. ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడు విడుదల చేస్తారో తమ కష్టాలు ఎప్పుడు గట్టెక్కుతాయోనని ఆశగా కాదు ఆతృతతో ఎదురుచూస్తున్నారు. ఏమా కష్టమని ఆరా తీయగా ఆసక్తికర సమాధానం వస్తోంది. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మంత్రి రోజా నగరి నియోజకవర్గం మొత్తం కలియ తిరిగేస్తున్నారు. ప్రారంభోత్సవాలు, భూమి పూజలు, ఆత్మీయ సమావేశాల పేరుతో ఏదో ఒక సందర్భాన్ని సృష్టించుకుని మరీ ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో మంత్రి వచ్చే ప్రతి కార్యక్రమానికీ జనాలను పోగేయడం ద్వితీయ శ్రేణి నాయకులకు తలకు మించిన భారంగా మారుతోంది. ఒకటి, రెండుసార్లు అయితే పర్వాలేదు గానీ... ఏకంగా వారంలో నాలుగైదు సార్లు మంత్రి రోజా హాజరయ్యే కార్యక్రమాలకు జనసమీకరణ చేయాల్సి రావడంతో స్థానిక నాయకులకు చుక్కలు కన్పిస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు.... ఇటీవల అనంతపురం జిల్లా రాప్తాడులో నిర్వహించిన సిద్ధం సభకు సుమారు వంద బస్సులను ఏర్పాటు చేసినా వైసీపీ క్యాడర్ ఆసక్తి చూపకపోవడంతో ఖాళీగా వెళ్లి వచ్చాయి. ఈ విషయంపై మంత్రి కార్యాలయం మండల స్థాయి నాయకులపై కస్సుబుస్సులాడింది. అలాగే మూడు రోజుల క్రితం పుత్తూరులోని గోవిందమ్మగుంటలో జగనన్న సమావేశం మందిరాన్ని మంత్రి రోజా దంపతులు ప్రారంభించారు. సుమారు 2 వేలమందికి ఆహ్వానాలు అందించి భోజన ఏర్పాట్లు కూడా చేశారు. తీరా సమావేశానికి పదోవంతు కూడా హాజరుకాకపోవడంతో గేటు పుత్తూరుకు చెందిన ప్రజాప్రతినిధులపై చిర్రుబుర్రులాడినట్లు వైసీపీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది.క్యాడర్‌ను నమ్ముకుంటే అధిష్ఠానం వద్ద మైనస్ అవుతుందని గమనించిన మంత్రి కార్యాలయం ప్రత్యామ్నాయ మార్గాలను నమ్ముకోవడం మొదలెట్టింది. నియోజకవర్గంలో చరిష్మా అలాగే ఉందని నిరూపించుకునేందుకు తాయిలాలకు తెరదీశారు. కులసంఘాలు, అంగన్వాడీలు, డ్వాక్రా సిబ్బంది, ప్రభుత్వ ఉపాధ్యాయులు, విలేఖరులు ఇలా.. ఒక్కొక్క వర్గాన్ని ఆకట్టుకునే విధంగా గిఫ్ట్‌లు అందిస్తూ కార్యక్రమాలను నెట్టుకొస్తున్నారని అధికార పార్టీ క్యాడర్ చెవులు కొరుక్కుంటోంది. వలంటీర్ల వ్యవస్థతో ప్రజలకు, కిందిస్థాయి క్యాడర్‌కు సంబంధాలు దాదాపుగా తెగిపోయాయి. పైగా ఇప్పటికీ పనులు కాని వారు, ఆశించిన పదవులు దక్కని నాయకులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. మంత్రి కార్యక్రమానికి హాజరు కావాలని ఫోన్ల మీద ఫోన్లు వస్తున్నా లైట్ తీసుకుంటున్నారు. దీంతో జనసమీకరణ సంగతి అటుంచి పార్టీ క్యాడర్ కూడా కార్యక్రమాలకు హాజరుకాని పరిస్థితి. దీంతో జనసమీకరణకు చేతి చమురు వదిలించుకుంటున్నామని పదవుల్లో ఉన్న నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లేకుంటే మంత్రి కార్యాలయం ఆగ్రహానికి గురికావాల్సి వస్తోంది. షెడ్యూల్ విడుదలైతే తప్ప తమ కష్టాలు కడతేరవని వైసీపీ నాయకులు భోరుమంటున్నారు.

- పుత్తూరు అర్బన్



వైభవంగా మయాన సేవ

◆ మట్టి ప్రసాదానికి పోటీపడ్డ భక్తులు





దుర్గాంబ వేషధారి

దక్షుడి మట్టి ప్రతిమ చుట్టూ తిరుగుతున్న అంకాల పరమేశ్వరి అమ్మవారు, హాజరైన భక్తులు



పూనకం



దక్షుడి మట్టి ప్రతిమ



మట్టి ప్రసాదం స్వీకరిస్తూ..

చిత్తూరు కల్చరల్, మార్చి 9: చిత్తూరులో శనివారం మయాన (దక్షసంహార) సేవ వైభవంగా జరిగింది. గుర్రప్పనాయుడు వీధి అంకాల పరమేశ్వరి అమ్మవారి ఆలయం ఆధ్వర్యంలో నీవానది సమీపంలో ఉన్న శ్మశానంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శివరాత్రి పర్వదినం తర్వాత రోజున బెస్త కులస్తులు.. తమిళ సంప్రదాయంలో ఈ సేవను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా అమ్మవారికి ఆలయ అర్చకుడు కుమార్ ప్రత్యేకంగా గెరిగపూజ చేశారు. తర్వాత మేళతాళాలతో నీవానది సమీపంలోని శ్మశానంలో ఏర్పాటు చేసిన దక్షుడి మట్టి ప్రతిమ వద్దకు అమ్మవారిని ఊరేగింపుగా తీసుకొచ్చారు. మట్టి ప్రతిమ చుట్టూ మూడుసార్లు తిప్పి.. దక్షుడి తలను తొలగించడంతో మయాన సేవ ముగిసింది. అనంతరం దక్షుడి ప్రతిమ మట్టి ప్రసాదం కోసం భక్తులు పోటీపడ్డారు. వీరిని అదుపు చేయడానికి పోలీసులు కష్టపడాల్సి వచ్చింది. ఈ క్రమంలో కొందరు భక్తులు అమ్మవారి పూనకంతో భవిష్యవాణి వినిపించారు. మాతృసేవా సంస్థ ఏర్పాటు చేసిన దుర్గాంబ వేషధారితో కూడిన చాందిని బండి ఆకట్టుకుంది. అలాగే గిరింపేట మసీదు మిట్ట బెస్త సంఘం ఆధ్వర్యంలో ఊరేగింపుగా వచ్చిన అంకాల పరమేశ్వరి అమ్మవారికి కూడా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

ఏయే సీట్లు అడుగుతారో!



- ● బీజేపీ కోరే స్థానాలపై సర్వత్రా ఆసక్తి
- ● తిరుపతి ఎంపీ సీటు అడిగే అవకాశం
- ● శ్రీకాళహస్తి, తిరుపతి, తంబళ్ళపల్లె స్థానాలపైనా ప్రచారం
- ● రెండు రోజుల్లో రానున్న స్పష్టత

తిరుపతి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం, జనసేన పార్టీలతో బీజేపీకి పొత్తు కుదిరిన నేపథ్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఆ పార్టీ ఎన్ని స్థానాలు, ఏయే స్థానాలు కోరనుందనేది సర్వత్రా ఆసక్తి రేకెత్తిస్తోంది. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఆధ్యాత్మిక క్షేత్రం కావడంతో తిరుపతి పార్లమెంటు స్థానం కోరే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి.1999లో ఇక్కడి నుంచీ బీజేపీ-టీడీపీ ఉమ్మడి అభ్యర్థిగా ఆ పార్టీ తరపున నందిపాకు వెంకటస్వామి ఎంపీగా గెలిచిన సంగతి తెలిసిందే. పుణ్యక్షేత్రం కావడం, గతంలో ప్రాతినిధ్యం వహించి వుండడం వంటి కారణాలతో తిరుపతి ఎంపీ సీటు కావాలని గట్టిగా పట్టుబట్టేందుకు అవకాశాలున్నాయి.2021 ఎంపీ ఉప ఎన్నికల్లో ఆ పార్టీ తరపున పోటీ చేసిన రిటైర్డు ఐఏఎస్ అధికారిణి రత్నప్రభ వచ్చే ఎన్నికల్లో అభ్యర్థి కావడానికి ఆస్కారం వుంది. అయితే పార్టీ వర్గాల సమాచారం ప్రకారం తిరుపతికి చెందిన ముని సుబ్రమణ్యం, డాక్టర్ శ్రీహరిలతో పాటు రిటైర్డు ఐఏఎస్ అధికారి దాసరి శ్రీనివాసులు తదితర పేర్లు కూడా అధిష్ఠానం పరిశీలనలో వున్నాయి. ఇక అసెంబ్లీ స్థానాల విషయానికొస్తే తిరుపతి, శ్రీకాళహస్తి, మదనపల్లె, తంబళ్ళపల్లెల్లో ఒకటి లేదా రెండు స్థానాలు కోరే పరిస్థితి వుందని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. శ్రీకాళహస్తిలో పార్టీ ఉనికిని కాపాడుతున్న కోలా ఆనంద్ పలువురు ముఖ్య నేతలతో పరిచయాలు కలిగి వుండడంవల్ల శ్రీకాళహస్తి సీటు కోసం ఆయన బీజేపీ పెద్దలపై ఒత్తిడి తెచ్చే అవకాశముంది. అలాగే తిరుపతి నుంచీ పోటీ చేయడానికి కూడా స్థానిక పార్టీ నేతలు గట్టిగా యత్నిస్తున్నారు. 2014-19 నడుమ బోర్డు సభ్యుడిగా వ్యవహరించిన భానుప్రకాష్‌రెడ్డికి టీటీడీ వ్యవహారాలపై లోతైన అవగాహన వుంది.టీటీడీ తీసుకుంటున్న పలు వివాదాస్పద నిర్ణయాలపై స్థానికంగానూ, న్యాయస్థానాల ద్వారానూ పోరాడుతున్నారు. ఆయన కూడా బీజేపీ పెద్దలతో వున్న సన్నిహిత సంబంధాలను ఉపయోగించుకుని తిరుపతి అసెంబ్లీకి పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్నారు. అదే సమయంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్ కూడా అవకాశం కోసం యత్నిస్తున్నారు. తిరుపతికే చెందిన శాంతారెడ్డి పార్టీలో సీనియర్ నేతగా వున్నారు. ఆమె ఇదివరకూ జాతీయ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలిగానూ, జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగానూ పనిచేశారు. అయితే శాంతారెడ్డి తానుగా టికెట్ కోరేందుకు ఇష్టపడడం లేదని, తనను గుర్తించి టికెట్ కేటాయిస్తే పోటీచేయడానికి సిద్ధంగా వున్నారని ఆమె సన్నిహిత అనుచరులు చెబుతున్నారు. కాగా పశ్చిమాన మదనపల్లె, తంబళ్ళపల్లె నియోజకవర్గాల్లో కూడా బీజేపీ ఉనికి కొంత మేర వుంది. సీనియర్ నాయకుడైన చల్లపల్లి నరసింహారెడ్డి కూడా ఈ రెండింటిలో ఒక చోట నుంచీ పోటీ చేసే ఛాన్సు కోసం ప్రయత్నాలు ఆరంభించారు. ఆయనకు కూడా పార్టీలో పైస్థాయిలో విస్తృత పరిచయాలున్నాయి. దానికి తోడు గతంలో తంబళ్లపల్లె నుంచీ ఒకసారి టీడీపీ పొత్తులోనూ, పలుసార్లు బీజేపీ తరపున ఒంటరిగానూ పోటీ చేశారు. 2014లో మదనపల్లె నుంచీ కూడా టీడీపీ పొత్తుతో ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేశారు. ఈ దఫా ఆయన చివరి అవకాశంగా భావించి గట్టిగా ప్రయత్నించే పరిస్థితి కనిపిస్తోంది. అయితే ఈ నాలుగు స్థానాల్లో వాస్తవంగా బీజేపీ అధిష్ఠానం ఎన్ని స్థానాలు, ఏయే స్థానాలు కోరుతుందనేది వేచి చూడాల్సి వుంది. ఈ విషయంలో స్పష్టత రావడానికి మరో రెండు రోజులు పడుతుందని సమాచారం. బీజేపీ కోరే అసెంబ్లీ స్థానాలపై కూడా జాతీయ స్థాయిలోనే నిర్ణయం తీసుకుంటారని స్థానిక నేతలు చెబుతున్నారు. దీంతో పార్టీ నిర్ణయం, ప్రకటనల కోసం ఈ నాలుగు నియోజకవర్గాలకు చెందిన బీజేపీ ఆశావహులు, పార్టీ కార్యకర్తలు ఆతృతగా వేచి చూస్తున్నారు.



చిత్తూరు సమీప పూణేపల్లె వద్ద సిద్ధంగా ఉన్న టిడ్కో గృహాలు

ఇల్లు దక్కక..

డిపాజిట్ తిరిగిరాక..

అప్పుల పాలైన టిడ్కో గృహాల లబ్ధిదారులు

● ఏళ్లు గడిచినా స్పందించని వైసీపీ ప్రభుత్వం

గత టీడీపీ ప్రభుత్వం పట్టణ మౌలిక సదుపాయాల కల్పన అభివృద్ధి సంస్థ (టిడ్కో) ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు గృహ నిర్మాణాలను చేపట్టింది. 300, 365, 430 చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు రకాల గృహ నిర్మాణాలను ప్రారంభించారు. 300 చదరపు అడుగుల గృహానికి లబ్ధిదారుడి వాటా రూ.500 కాగా, 365 చదరపు అడుగులకు రూ.50వేలు, అలాగే 430 చదరపు అడుగులకు రూ.లక్ష చెల్లించాలి. అంటే ఈ మొత్తాన్ని లబ్ధిదారుల నుంచి అధికారులు నిర్మాణానికి ముందే వసూలు చేశారు. ప్రతి యూనిట్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రాయితీ రూ.1.50 లక్షల చొప్పున, మొత్తం రూ.3 లక్షలు ఉంటుంది. యూనిట్‌ను బట్టి బ్యాంకు రుణాలూ ఉంటాయి.

6,288 మంది గృహాలను రద్దు చేసిన వైసీపీ ప్రభుత్వం

టీడీపీ హయాంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని అన్ని నగర, పురపాలక సంఘాల్లో 17,395 టిడ్కో గృహాలను మంజూరు చేసింది. అప్పట్లోనే లబ్ధిదారుల నుంచి డబ్బులు కూడా వసూలు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక పునాది దశలో ఉన్న గృహాలను 2020 జూన్‌లోనే రద్దు చేసేసింది. ఇలా ఉమ్మడి జిల్లాలో 6,288 గృహాలు రద్దయ్యాయి. తిరుపతిలో 1,200, చిత్తూరులో 672, మదనపల్లెలో 1,056, శ్రీకాళహస్తిలో 1,632, పుంగనూరులో 624, పుత్తూరులో 576, నగరిలో 528 గృహాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది.

లబ్ధిదారులకు రూ.37.82 కోట్ల డిపాజిట్లు పెండింగ్

అప్పట్లో అర్హుల్ని గుర్తించి, వారినుంచి నిర్మాణానికి ముందే డిపాజిట్లను వసూలు చేశారు. వైసీపీ 6,288 మంది గృహాలను రద్దు చేసినా, వారు చెల్లించిన డిపాజిట్లను మాత్రం వెనక్కి ఇవ్వలేదు. రద్దయిన గృహాల్లో 1,360 మంది రూ.500 వంతున చెల్లించిన రూ.6.80 లక్షలు, 2,784 మంది రూ.50వేల చొప్పున చెల్లించిన రూ.13.92 కోట్లు, 2,384మంది రూ.లక్ష చొప్పున చెల్లించిన రూ.23.84 కోట్ల డిపాజిట్లను వెనక్కి ఇవ్వలేదు. మొత్తంగా రూ.37.82 కోట్లు వెనక్కి ఇవ్వాల్సి ఉంది. ఇల్లు దక్కలేదు.. డిపాజిట్ వెనక్కి ఇవ్వలేదు.. అని లబ్ధిదారులు నాలుగేళ్లుగా ఎదురుచూస్తున్నారు. చాలామంది అప్పుల పాలయ్యారు.

ఇల్లు రద్దు చేసి.. రూ.లక్ష డిపాజిట్ వెనక్కివ్వలేదు



ఈమె పేరు నాగ. చిత్తూరు కొంగారెడ్డిపల్లెలో నివాసముంటున్న ఈమె 2018లో డబుల్ బెడ్‌రూమ్ ఇంటి కోసం రూ.లక్ష కట్టారు. ఈమె ఇల్లు పునాది దశలోనే ఉందని చెప్పి వైసీపీ అధికారంలోకి వచ్చాక రద్దు చేశారు. రూ.లక్ష వెనక్కి ఇచ్చేసి ఇంటి స్థలం మంజూరు చేస్తామన్నారు. నాలుగేళ్లుగా రూ.లక్ష కోసం కార్యాలయాలన్నీ తిరుగుతున్నారు. వడ్డీకి తెచ్చిన రూ.లక్ష అప్పు అలాగే మిగిలిపోయింది. ఇల్లు మాత్రం రాలేదు. ప్రస్తుతం నెలకు రూ.2వేలను చెల్లించి అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు.

అద్దె ఇంట్లోనే జీవనం



ఈమె పేరు అంజలి. చిత్తూరు ఎన్‌టీ కాలనీలో నివాసం ఉంటున్నారు. 2018 అక్టోబరులో డబుల్ బెడ్ రూమ్ ఇంటి కోసం రూ.25 చొప్పున నాలుగు విడతలుగా రూ.లక్ష చెల్లించారు. దీని కోసం గోల్డ్ లోన్ తీసుకున్నారు. 2020లో ఇల్లు మంజూరైనట్లు పత్రం అందించారే తప్ప, ఇంటి తాళం నేటికీ అప్పగించలేదు. దీంతో రూ.3వేల అద్దె కడుతూ బాడుగ ఇంట్లో జీవనం సాగిస్తున్నారు.

చిత్తూరులో ఇదీ పరిస్థితి

చిత్తూరు నగరంలోని పూణేపల్లె వద్ద టిడ్కో గృహ సముదాయాల్ని నిర్మించారు. టీడీపీ ప్రభుత్వంలో 70శాతం పనులు పూర్తయ్యాయి. పునాది దశలో ఉన్న 672గృహాలను ప్రభుత్వం రద్దు చేసింది. మిగిలిన 2,832గృహాల నిర్మాణానికి రూ.140కోట్లను ఖర్చు చేశారు.గృహ సముదాయంలో రోడ్లు,కాలువలు వంటి మౌలికవసతుల పనులు కూడా పూర్తయ్యాయి.2,020లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించారు. అయినా ఇక్కడ లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేయలేదు.

పుంగనూరులో పంపిణీ పూర్తి

పుంగనూరు పురపాలక పరిధిలోని గూడూరుపల్లె వద్ద టిడ్కో గృహ సముదాయాన్ని నిర్మించారు. 624 గృహాలు రద్దయ్యాక మిగిలిన 1,536 గృహాల నిర్మాణానికి రూ.99 కోట్లను ఖర్చు చేశారు. గతేడాది అక్టోబరులో ఇక్కడ మంత్రి పెద్దిరెడ్డి గృహ ప్రవేశాలు చేశారు. వాటర్ ట్యాంకు నిర్మాణం, విద్యుత్తు మీటర్లు, డ్రైనేజీ పనులు పెండింగులోనే ఉన్నాయి. ఇళ్ల రద్దయిన 624 మంది చేసిన డిపాజిట్‌ను మాత్రం వెనక్కి ఇవ్వలేదు.

రూ.50వేలు తీసుకుని రూ.500 ఇల్లు ఇచ్చారు



ఈమె పేరు కుమారి. చిత్తూరు సత్యనారాయణపురంలో ఉంటున్న ఈమె సింగిల్ బెడ్ రూమ్ కోసం 2018లో రూ.50వేలను చెల్లించారు. దీనికోసం వీక్లీ పేమెంట్ చేసే లోన్ తీసుకున్నారు. పాలు అమ్మిన డబ్బుతో లోన్ తీర్చేశారు. ఇప్పుడు రూ.3వేల బాడుగ చెల్లిస్తూ అద్దె ఇంట్లో ఉంటున్నారు. రూ.50వేల ప్యాకేజీ ఇల్లు కాకుండా రూ.500 ప్యాకేజీ ఇల్లు ఇస్తామని మంజూరు పత్రాన్ని మాత్రమే అందించారు. ఇంటి తాళం ఇవ్వలేదు. మిగిలిన రూ.45,500 నేటికీ ఇవ్వలేదు.

వరి పంటను తొక్కేసిన ఏనుగుల గుంపు


చుక్కావారిపల్లెలో ఏనుగులు నాశనం చేసిన వరిపంట

ఐరాల, మార్చి 9: ఐరాల మండలం చుక్కావారిపల్లెలోని పొలాలపై శనివారం వేకువజామున ఏనుగుల గుంపుఒకటి పడింది. గ్రామానికి చెందిన బాలాజి, దొరస్వామి, జనార్దన్‌లకు చెందిన వరి పంటను తొక్కి, నాశనం చేశాయి. ఈ ఏనుగుల గుంపు గ్రామానికి సమీపంలోని అటవీ ప్రాంతంలో మాటు వేశాయని రైతులు తెలిపారు. అవి తిరిగి పంటలపై దాడులు చేస్తాయని భయపడుతున్నారు. అటవీశాఖ అధికారులు స్పందించి అటవీ ప్రాంతంలో సోలార్ ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరుకుంటున్నారు.

పోలీసుల అదుపులో ద్విచక్ర వాహనాల దొంగల ముఠా

నాయకుడిగా ఏఆర్ కానిస్టేబుల్?

రామకుప్పం, మార్చి 9: కుప్పం నియోజకవర్గంలో ద్విచక్రవాహనాల దొంగతనానికి పాల్పడుతున్న ముఠాను రామకుప్పం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల రామకుప్పం మండలం తిమ్మనసముద్రం వద్ద ఓ యువకుడు ద్విచక్రవాహనంలో కర్ణాటక సరిహద్దు గ్రామం నుంచి మద్యాన్ని తీసుకొస్తుండగా ఈ ముఠా గమనించింది. అతడిని ఆపి తాము ఎక్సైజ్ పోలీసులమంటూ కర్ణాటక మద్యంతోపాటు ద్విచక్ర వాహనాన్ని తీసుకెళ్లిపోయారు. దీనిపై ఆ యువకుడు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కుప్పం మండలానికి చెందిన ఓ ఏఆర్ కానిస్టేబుల్ నేతృత్వంలో కొందరు ముఠాగా ఏర్పడి ద్విచక్రవాహనాల చోరీకి పాల్పడుతున్నట్లు దర్యాప్తులో తేలింది. దీంతో ఆ కానిస్టేబుల్‌తోపాటు మరికొందరిని శనివారం అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. ఈవిషయమై ఎస్ఐ శివకుమార్‌ను వివరణ కోరగా.. ద్విచక్రవాహనాల చోరీకి పాల్పడుతున్నట్టు అనుమానంపై కొంతమందిని విచారిస్తున్నామని చెప్పారు. పూర్తి వివరాలు ఆదివారం మీడియా సమావేశంలో వెల్లడిస్తామని తెలిపారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.36 కోట్లు

తిరుమల, మార్చి9(ఆంధ్రజ్యోతి): తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.3.36 కోట్లు లభించింది. గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ శుక్రవారం లెక్కించి శనివారం ఉదయం ప్రకటించింది. ఇక, శుక్రవారం 63,831 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 25,367 మంది తలనీలాలు సమర్పించారు.

టీడీపీ, జనసేన నేతలకు బైండోవర్ పేరుతో బెదిరింపులు

రాష్ట్ర ఎన్నికల కమిషన్, డీజీపీకి టీడీపీ నేతల లేఖ


మీడియాతో మాట్లాడుతున్న టీడీపీ నేతలు

చిత్తూరు సిటీ, మార్చి 9: బైండోవర్ పేరుతో టీడీపీ, జనసేన నేతలను పోలీసులతో బెదిరిస్తున్నారని తెలుగుదేశం పార్టీ నేతలు ఆరోపించారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్, డీజీపీకి లేఖ ద్వారా విన్నవించారు. శనివారం జిల్లా టీడీపీ కార్యాలయంలో నాయకులు మీడియాతో మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికార పార్టీ నేతలు కావాలనే టీడీపీ, జనసేన నేతలను బైండోవర్ పేరుతో పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి పోలీసులతో బెదిరిస్తున్నారని చెప్పారు. నేర చరిత్ర కలిగిన రౌడీలు, గూండాలను ఎన్నికల ముందు స్టేషన్లకు పిలిపించి బైండోవర్ చేయడం సాధారణ విషయమని అన్నారు. అయితే పోలీసులు కేవలం టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలపై కేసులు నమోదు చేయడం దారుణమని చెప్పారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుతో బాలిక మృతి


యశ్వంతి మృతదేహం

పలమనేరు, మార్చి 9: పాము కాటుతో ఓ బాలిక మృతి చెందింది. కుటుంబీకులు తెలిపిన వివరాల మేరకు.. పెద్దపంజాణి మండలం కెలవాతి గ్రామానికి చెందిన రెడ్డెప్ప, హిమబిందు దంపతులకు ఇద్దరు కుమార్తెలు. శుక్రవారం రాత్రి భోజనానంతరం రెడ్డెప్ప ఆరుబయట, హిమబిందు ఇంట్లో మంచంపై చిన్నకుమార్తెతో నిద్రించారు. పెద్ద కుమార్తె యశ్వంతి(10) ఇంటి లోపల నేలపై నాన్నమ్మతో కలిసి పడుకుంది. శనివారం తెల్లవారుజామున సుమారు రెండు గంటల ప్రాంతంలో ఇంటి తలుపునకు ఉన్న సన్నటి రంధ్రం నుంచి కట్లపాము ఒకటి లోపలకు చొరపడింది. యశ్వంతి నానమ్మ మెడపై పాకడంతో ఆమె నిద్రలేచి చేతితో ఆ పామును పట్టుకుని విసిరేసి కేకలు పెట్టారు. నిద్రలేచిన రెడ్డెప్ప వెంటనే ఇంట్లోకొచ్చి ఆ పామును కొట్టి చంపేశాడు. తర్వాత అందరూ నిద్రకు ఉపక్రమించారు. అయితే యశ్వంతి తనకు తలనొప్పిగా ఉందని, వాంతి వస్తోందని చెప్పింది. అర్ధరాత్రి నిద్రలేవడంతో పైత్యం చేసి ఉంటుందని, నిద్రపోతే తగ్గిపోతుందని తల్లిదండ్రులు చెప్పడంతో ఆ బాలిక మిన్నకుండి పోయింది. మళ్లీ కొద్దిసేపటికే తనకు తలనొప్పి ఎక్కువగా ఉందని చెప్పడంతో తల్లిదండ్రులకు పాము కాటేసిందన్న అనుమానం వచ్చి తమ సమీప బంధువు కారులో కుమార్తెను శివాడిలో ఉన్న ఒక ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్యులు పాముకాటు విరుగుడుకు కొన్ని ఇంజక్షన్లు వేశారు. అయినా బాలిక కోలుకోక పోవడంతో ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించారు. దాంతో తెల్లవారు జామున 4.10 గంటలకు పలమనేరు ప్రభుత్వాస్పత్రికి చేరుకున్నారు. అక్కడ బాలిక చికిత్స పొందుతూ 4.25 నిమిషాలకు మృతి చెందడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. ఈ ఘటనపై ఆస్పత్రి వర్గాలు పలమనేరు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

నేటి శంఖారావం వాయిదా

చిత్తూరు సిటీ/వెదురుకుప్పం, మార్చి 9: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ శంఖారావం పేరుతో సభలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు ఆదివారం జిల్లాలో నిర్వహించేందుకు వారం ముందు షెడ్యూల్ విడుదల చేశారు. దీనికోసం సభా స్థలాలను స్థానిక నాయకులు పరిశీలించారు. ఎస్ఆర్‌పురం మండలం, చిత్తూరు, యాదమరి ప్రాంతాల్లో ఆదివారం శంఖారావం నిర్వహించాల్సి ఉంది. కానీ, ఆదివారం ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో శంఖారావం నిర్వహిస్తుండటంతో జిల్లాలో వాయిదా పడింది.

వైసీపీ కరపత్రాలతో వలంటీర్ల ప్రచారం

అడ్డుకున్న పెద్ద బంగారునత్తం గ్రామస్తులు

కుప్పం, మార్చి 9: రాత్రి సమయంలో వైసీపీ కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న వలంటీర్లను పెద్ద బంగారునత్తం గ్రామస్తులు అడ్డుకున్నారు. శనివారం రాత్రి 7.30 గంటల సమయంలో అధికార పార్టీ కార్యకర్తలతోపాటు గ్రామంలో తిరుగుతూ కరపత్రాలు పంచుతున్న ఇద్దరు మహిళా వలంటీర్లను గ్రామస్తులు గుర్తించారు. వలంటీర్లతో ప్రచారం చేయకూడదని ఎన్నికల కమిషన్ నిబంధన విధించినా ఇలా ఎందుకు చేస్తున్నారని నిలదీశారు. వలంటీర్లు తమ చేతిలో ఉన్న బయోమెట్రిక్ పరికరాన్ని చూపిస్తూ.. తాము లబ్ధిదారుల నుంచి వేలిముద్రలు సేకరించడానికి వచ్చామని సర్దిచెప్పబోయారు. అయితే గ్రామస్తులు గట్టిగా నిలదీయడంతో వలంటీర్లు ప్రచారం చాలించి వెనుదిరిగారు. ఈ మొత్తం సంఘటనను గ్రామస్తులు వీడియో తీసి.. సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారు.

డీసీవోగా నాగవర్ధన

చిత్తూరు కలెక్టరేట్, మార్చి 9: తిరుపతి జిల్లా సహకార ఆడిట్ అధికారిగా పనిచేస్తున్న నాగవర్ధనను స్పెషల్ కేడర్ డిప్యూటీ రిజిస్ట్రార్‌గా పదోన్నతి కల్పించి చిత్తూరుజిల్లా సహకార అధికారి (డీసీవో)గా నియమించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సహకారశాఖలో వివిధ హోదాల్లో పనిచేసిన ఆమె సోమవారం ప్రస్తుత ఇన్‌చార్జి డీసీవో బ్రహ్మానంద రెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు.

రేపు కలెక్టరేట్‌లో 'స్పందన' రద్దు

చిత్తూరు, మార్చి 9: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించాల్సిన స్పందన కార్యక్రమాన్ని అనివార్య కారణాల రీత్యా రద్దు చేసినట్లు కలెక్టర్ షన్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మార్పును అర్జీదారులు గమనించి.. వ్యయప్రయాసల కోర్చి జిల్లా కేంద్రానికి రావద్దని ఆయన సూచించారు.

ఇంటర్ ఫస్టియర్ పరీక్షలకు 732 మంది గైర్హాజరు

చిత్తూరు (సెంట్రల్), మార్చి 9: ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా శనివారం జరిగిన ఫస్టియర్ మ్యాథ్స్ 1బీ, బోటనీ, హిస్టరీ పేపర్ 1 పరీక్షల్లో భాగంగా 12,321 మంది హాజరైనట్లు డీవీఈవో సయ్యద్ మౌల పేర్కొన్నారు. మొత్తం 13054 మందికిగాను 12,321 మంది హాజరవగా, 732 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. డీవీఈవో నాలుగు సెంటర్లు, జిల్లా పరీక్షల కమిటీ తొమ్మిది, స్క్వాడ్ 10 సెంటర్లు పరిశీలించినట్లు వివరించారు. సోమవారం ఇంటర్ సెకండియర్ మ్యాథ్స్ 2బీ, బోటనీ, హిస్టరీ పేపర్ 2 పరీక్షలు జరగనున్నాయి.

9 సహాయ పోలింగ్ కేంద్రాలు

చిత్తూరు కలెక్టరేట్, మార్చి 9: 1450కు మించి ఓటర్లున్న పోలింగ్ కేంద్రాల్లో కుప్పం మినహా మిగిలిన ఆరు నియోజకవర్గాల్లో తొమ్మిది సహాయక పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం ఎన్నికల కమిషన్‌కు ప్రతిపాదన పంపింది. ప్రస్తుతం జిల్లాలో 1,762 పోలింగ్ కేంద్రాలను అధికారులు గుర్తించారు. వీటిలో 415 సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తేలింది. ఇక్కడ అదనపు పోలీసు బలగాలను ఏర్పాటు చేసే అవకాశం ఉంది. కాగా.. ఎన్నికల షెడ్యూల్ ఈనెల మూడో వారంలో వెలువడనున్న దృష్ట్యా సోమవారం కలెక్టరేట్‌లోని డీఆర్డీఏ మీటింగ్ హాలులో నోడల్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులతో సమావేశం జరుగుతుంది.

ముక్కంటిక్షేత్రం.... జనసంద్రం



శ్రీకాళహస్తి, మార్చి 9:వాయులింగేశ్వరుడి రథోత్సవాన్ని తిలకించడానికి తరలివచ్చిన వేలాదిమంది భక్తులతో శ్రీకాళహస్తి జనసంద్రమే అయింది.ఓం నమఃశివాయ... హర హర మహాదేవ శంభోశంకరా... అంటూ చతుర్మాడ వీధులు మార్మోగాయి.శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం జరిగిన రథోత్సవాన్ని తిలకించడానికి తరలివచ్చిన భక్తులతో ఉదయం 9 గంటల నుంచే తేరువీధి, నెహ్రూవీధి, నగరి వీధి, బజారు వీధి నిండిపోయాయి.పార్వతీ పరమేశ్వరులు అలంకార మండపం నుంచి బిక్షాల గాలిగోపురం ముందు భాగాన ఉన్న రథాల వద్దకు చేరుకున్నారు. స్వామివారిని పెద్ద రథంలో అధిరోహింపజేసిన అర్చకులు హారతులు సమర్పించి ఉత్సవానికి శ్రీకారం పలికారు. రథానికి ఉన్న మోకులను వందలాదిమంది. భక్తులు ముందుకు లాగారు తేరువీధి, నెహ్రూవీధి మీదుగా స్వామివారి రథాన్ని బేరివారి మండపం సమీపంలోని నవ సంధి గణపయ్య వరకు మొదట లాగారు.ఆ తరువాత అమ్మవారి రథాన్ని ముందుకు కదిలించారు. జ్ఞాన ప్రసూనాంబ రథాన్ని పెండ్లిమండపం వరకు తరువాత స్వామివారి రథాన్ని బిక్షాల గాలిగోపురం వరకు తీసుకెళ్లారు. అనంతరం అమ్మవారి రథాన్ని నగరి వీధి మీదుగా బిక్షాల గాలిగోపురం వరకు తీసుకొచ్చి యధా స్థానాల్లో చేర్చారు. అనంతరం ఉత్సవర్లకు హారతులు సమర్పించి ఆలయంలోకి తీసుకెళ్లారు.రథాలు కదులుతున్న సమయంలో ఉప్పు, మిరియాలు చల్లుతూ భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి, ఆలయ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, ఈవో నాగేశ్వరరావు, పాలక మండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, ఆలయ అధికారులు, పలుశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు శివపార్వతుల కల్యాణం

మహాశివరాత్రి ఉత్సవాల్లో ఆదివారం రాత్రి శివపార్వతుల కల్యాణం నిర్వహించనున్నారు. రాత్రి 9 గంటల తరువాత గజవాహనంపై శ్రీకాళహస్తీశ్వరుడు, సింహ వాహనంపై జ్ఞానప్రసూనాంబదేవి పెండ్లిమండపం వద్దకు చేరుకుంటారు. సోమవారం వేకువ జామున స్వామి వారి కల్యాణం నిర్వహిస్తారు. కళ్యాణోత్సవానికి ఆదివారం ఉదయం కాణిపాక ఆలయం, సాయంత్రం టీటీడీ ఆధ్వర్యంలో పట్టువస్త్రాలను సమర్పించనున్నారు.

నేత్రపర్వంగా తెప్పోత్సవం





శివరాత్రి ఉత్సవాల్లో శనివారం రాత్రి నారద పుష్కరిణిలో శివపార్వతుల తెప్పోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఉత్సవ మూర్తులను చప్పరాలపై అధిష్ఠింపజేసి మంగళ వాయిద్యాలు, మేళతాళాల మధ్య బాబు అగ్రహారంలోని నారద పుష్కరిణి వద్దకు తీసుకువచ్చారు. వినాయకస్వామి, శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి, చండికేశ్వరుడు, భక్తకన్నప్ప ముందుకు సాగారు. శ్రీకాళహస్తీశ్వరుడు ఓ తెప్పపై, జ్ఞానాంబిక మరో తెప్పపై ఆశీనులు కాగా అర్చకులు హారతులు సమర్పించి ప్రదక్షిణలు ప్రారంభించారు.మొత్తం 5 ప్రదక్షిణలుగా స్వామి అమ్మవారు పుష్కరిణిలో విహరించారు.తరువాత ఉత్సవర్లను కోనేరు నుంచి వెలుపలకు తీసుకొచ్చి నైవేద్యం సమర్పించారు. అక్కడినుంచి పురవీధుల్లో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు.





బస్సుల్లేక జనం పాట్లు

సిద్ధం సభకు 155బస్సుల తరలింపుతో ప్రయాణికుల పడిగాపులు


తిరుపతి బస్టాండులో బస్సులకోసం నిరీక్షణ


బస్సుల కొరతతో ప్రయాణికుల ఇబ్బందులు

తిరుపతి అర్బన్, మార్చి 9: సిద్ధం పేరిట నిర్వహిస్తున్న వైసీపీ ప్రచారసభలు ఆర్టీసీ ప్రయాణికులతో పాటు విద్యాసంస్థల యాజమాన్యాలకు తలనొప్పిగా మారిపోతు న్నాయి. ఎక్కడ సభ జరిగినా చుట్టుపక్కల జిల్లాల ఆర్టీసీ బస్సులను,విద్యాసంస్థల బస్సులను జనాన్ని తరలించడానికి తీసుకువెళుతుండడంతో ఆ రెండుమూడు రోజులు ప్రయాణికుల,విద్యార్థుల అవస్థలు అన్నీఇన్నీ కావు. శివరాత్రి సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఇప్పటికే శైవక్షేత్రాలకు 436బస్సులు కేటాయించిన ఆర్టీసీ అవి తిరిగి డిపోలకు చేరకుండానే బాపట్ల జిల్లా మేదరమెట్లలో ఆదివారం జరిగే సిద్ధం సభకు జనాన్ని తీసుకువెళ్లడానికి అట్నించి అటే పంపించివేయడంతో బస్టాండుల్లో జనం బస్సులకోసం శనివారం నుంచే పడిగాపులు కాశారు. మొత్తం 155బస్సులను ఎంపిక చేయగా వాటిలో ఇప్పటికే 60బస్సులు బాపట్లజిల్లా కోటప్పకొండ కనుమమార్గంలో శివరాత్రి స్పెషల్స్‌గా నడుస్తున్నాయి. ఆదివారం ఉదయం అదే జిల్లాలోనే జరిగే సిద్ధం సభకు వాటిని అక్కడ్నించే పంపించేశారు.కోటప్పకొండకు వెళ్లిన జంట డ్రైవర్లు సిద్ధం సభకు వెళ్లేందుకు అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. మూడు రోజులుగా కొద్దిపాటి విశ్రాంతితో బస్సులు నడుపుతుంటే మరో రోజు విధులు పొడిగించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిసింది. మిగిలిన 95బస్సులు ఆయా డిపోల నుంచి ఆదివారం వేకువజామున బయల్దేరి నెల్లూరుజిల్లాలో వివిధ నియోజకవర్గాల కేంద్రాలకు చేరుకోనున్నాయి. ఈ నేపథ్యంలో తిరుపతిలో శనివారం ఉదయం నుంచే బస్సుల కొరతతో జనం ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాయచోటి, పీలేరు, మదనపల్లె ప్రాంతాలకు రాకపోకలు సాగించే బస్సుల కొరతతో ప్రయాణీకులు ప్లాట్‌ఫామ్స్ వద్ద గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. అడపాదడపా వచ్చిన బస్సుల్లో సీట్లకోసం తోపులాడుకున్నారు. పిల్లలు, మహిళలు, వృద్ధులు పడరాని పాట్లు పడ్డారు.

చిత్తూరు మున్సిపాలిటీ అక్రమాలపై విచారణకు ఆదేశం

చిత్తూరు, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో జరిగిన అవినీతి అక్రమాలపై విచారించి తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆ శాఖ డైరెక్టర్‌ను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మున్సిపాలిటీలోని అవినీతి అక్రమాల గురించి టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ చిత్తూరు జేసీ శ్రీనివాసులకు గతంలో ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా స్థాయిలో స్పందన లేకపోవడంతో ఆయన రాష్ట్ర స్థాయిలో ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేశారు. దీంతో ప్రిన్సిపల్ సెక్రటరీ విచారణకు ఆదేశించారు. సప్తగిరి ప్రసాద్ ఫిర్యాదులో కొన్ని అంశాలు... 'మున్సిపాలిటీలోని పలురకాల వాహనాలకు డీజల్, పెట్రోల్ పట్టిస్తున్నట్లు దొంగ బిల్లులు పెట్టుకుంటున్నారని.. దీంతో పాటు అధికారులు తమ సొంత వాహనాలకు కూడా డీజల్ పట్టుకుంటున్నారని.. వాహనాల మరమ్మతు పేరుతో నిధులు కాజేస్తున్నారని.. ఇక్కడి రెవెన్యూ విభాగంలో జనన, మరణ ధ్రువపత్రాలకూ లంచం ఇవ్వాల్సిందేనని.. భవనాలను నిర్మించుకునే వారి నుంచి టౌన్‌ప్లానింగ్ అధికారులు బెదిరించి మరీ లంచాలు వసూలు చేస్తున్నారని.. పన్ను బకాయిలు వసూలు చేసేందుకు ఏర్పాటు చేసిన ప్రచార ఆటోలకు ఏకంగా రూ.17.14 లక్షలు డ్రా చేశారని.. మోటర్ల మరమ్మతు పేరుతో పెద్దఎత్తున నిధులు స్వాహా చేశారని.. కమిషనర్ తన బంగ్లాలో స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికంటూ పెద్దఎత్తున నిధులను దుర్వినియోగం చేశారని.. వచ్చే లంచాల్లో కమిషనర్, సిబ్బంది వాటాలు వేసుకుని పంచుకుంటున్నారని..' టీడీపీ నేత చేసిన ఫిర్యాదులో ఉన్నాయి. వీటన్నింటిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన కోరడంతో ప్రిన్సిపల్ సెక్రటరీ విచారణకు ఆదేశించారు.

మృత్యుంజయేశ్వరస్వామి సేవలో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు



చౌడేపల్లె, మార్చి9: అభీష్టద మృత్యుంజయేశ్వర స్వామిని ఏపీ మహిళా కమిషన్ సభ్యురాలు రుకియాబేగం శనివారం దర్శించుకున్నారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆమె తన కుటుంబ సభ్యులతో కలసి స్వామివారి దర్శనానికి రాగా అర్చకులు ఆమెకు స్వాగతం పలికి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో రావూరి గుణశేఖర్, డాక్టర్ రియా పాల్గొన్నారు.

నంది వాహనంపై ఊరేగిన ఆది దంపతులు



చౌడేపల్లె, మార్చి9: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం రాత్రి ఎర్రపల్లెలో వెలసిన బసవేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. మహిళలు స్వామివారికి దివ్వెలు, దీపాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ట్రాక్టర్‌పై నందివాహనం ఏర్పాటు చేసి ఆదిదంపతుల ఉత్సవమూర్తులను అధిష్ఠింపచేసి ఊరేగించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

భక్తి శ్రద్ధలతో సిద్ధ పూజలు



రొంపిచెర్ల సిద్దేశ్వరస్వామి ఆలయంలో భక్తుల సందడి

రొంపిచెర్ల, మార్చి 9: మండలంలోని సిద్ధేశ్వరస్వామి, పెద్దగొట్టిగళ్ల జ్ఞానాంబిక ఓంకారేశ్వర స్వామి, మోటుమల్లెల పాలెంనగిరిలో కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయాల్లో శివరాత్రి పండుగ పురష్కరించుకుని శనివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. పిల్లలు స్నానం చేసి వచ్చి ఆలయాల్లో జరిన సిద్ధపూజల్లో కూర్చున్నారు. వారి ముందు ప్రసాదాలు పెట్టి పూజారి మునిరాజశర్మ పూజలు చేసి అనంతరం ఆ ప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ కోటా రమణ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

శివపార్వతుల కల్యాణోత్సవం



రొంపిచెర్ల, మార్చి9: రొంపిచెర్ల సమీపంలోని శివాలయంలో శనివారం శివపార్వతులకు వైభవంగా కల్యాణోత్సవం నిర్వహించారు. గ్రామానికి చెందిన చీకిరాల శ్రీనివాస కుమార్, శ్రీవళి కుటుంబసభ్యులు పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దమసీదు వీధికి చెందిన జనార్ధన స్టోర్స్ అధినేత శివ పార్వతుల ఊరేగింపు కార్యక్రమం జరిపారు. అన్నదాన కార్యక్రమాలు చేశారు.

మల్లప్పకొండలో ముగిసిన శివరాత్రి ఉత్సవాలు



గుడుపల్లె, మార్చి 9: స్వర్ణగిరి మల్లప్పకొండలోని మల్లేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం మహామంగళహారతి వైభవంగా నిర్వహించారు. వేద పండితులు ఉదయం ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి, భక్తులకు దర్శనం కల్పించారు. మల్లేశ్వరుడు, పార్వతి ఉత్సవ మూర్తులను ఆభరణాలు, పట్టు వస్త్రాలు, ప్రత్యేక పుష్పాలతో అలంకరించి ఆలయం చుట్టూ ఊరేగించారు. ఆలయ కమిటీ వారు భక్తులకు అన్నదానం నిర్వహించారు.

పొలం వద్ద అన్నదమ్ముల ఘర్షణ
ఒకరికి గాయాలు

పుంగనూరు రూరల్, మార్చి9: భూ తగాదాలో అన్నదమ్ములు ఘర్షణపడి అన్నపై తమ్ముడు కత్తితో దాడి చేసిన ఘటన శనివారం పుంగనూరు మండలంలో జరిగింది. అరవవాండ్లపల్లెకు చెందిన నాగరాజు, ప్రేమ్‌కుమార్‌లు అన్నదమ్ములు. వీరికి పొలం వద్ద నీటి సమస్య ఏర్పడి ఘర్షణ పడ్డారు. ఈ క్రమంలో ప్రేమ్‌కుమార్ వేట కొడవలితో నాగరాజు చేతిపై నరికాడు. గాయపడిన నాగరాజును కుటుంబసభ్యులు పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

మృతుడి కుటుంబానికి టీడీపీ ఆర్థిక సాయం

రామకుప్పం, మార్చి 9: వీర్నమల-ఆరిమానిపెంట రహదారిలో శుక్రవారం ద్విచక్రవాహనం అదుపుతప్పి పంద్యాలమడుగు పంచాయతీ కావలిమడుగుకు చెందిన సర్వేష్ మృతి చెందిన విషయం తెలిసిందే. సర్వేష్ మృతదేహాన్ని శనివారం మాజీ సర్పంచులు గంట్లప్పగౌడు, కృష్ణానాయక్, తెలుగుయువత మండల అధ్యక్షుడు విశ్వనాథ్, నేతలు పరశురాం, చంద్రశేఖర్‌రెడ్డి, మునిరాజ నాయక్ తదితరులు సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వారు మృతుడి కుటుంబసభ్యులకు రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు.

వైసీపీ మైనారిటీ సెల్ కుప్పం అధ్యక్షుడిగా బర్కతుల్లా

రామకుప్పం, మార్చి 9: వైసీపీ మైనారిటీ సెల్ కుప్పం నియోజకవర్గ అధ్యక్షుడిగా రామకుప్పం మండల కెంచనబల్లకు చెందిన మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు బర్కతుల్లా నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు భరత్ నియామకపత్రం అందించినట్లు ఆయన తెలిపారు.

40 రోజులు ఆగండి.. పెద్దిరెడ్డి పవరేంటో తెలుస్తుంది

పలమనేరు/రామకుప్పం మార్చి9 : ఎన్నికలు వచ్చాయని మంత్రి పెద్దిరెడ్డిపై అనుచిత మాటలు మాట్లాడటం మంచిది కాదని, మరో నలభైరోజులు వేచి వుంటే పెద్దిరెడ్డి పవర్ ఏంటో మరోమారు అర్థం అవుతుందని మాజీ మంత్రి అమరనాథరెడ్డిని ఎమ్మెల్యే వెంకటేగౌడ హెచ్చరించారు. శనివారం పలమనేరులో మీడియాతో మాట్లాడుతూ, వంద పడకల ఆసుపత్రి కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడిన ప్రతి మాట అక్షర సత్యమన్నారు. కాగా ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్, వైసీపీ కుప్పం నియోజకవర్గ పరిశీలకుడు రెడ్డెప్పలు రామకుప్పంలో మీడియాతో మాట్లాడుతూ పెద్దిరెడ్డిపై మాజీ మంత్రి అమరనాథరెడ్డి చేసిన విమర్శలను ఖండించారు. ఈ ఎన్నికల్లో కూడా ఆయన ఓడిపోవడం ఖాయమన్నారు.

రేషన్ పంపిణీ తనిఖీ

కుప్పం : కుప్పం 16వ వార్డులో రేషన్ సరుకుల పంపిణీని శనివారం పౌరసరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసమూర్తి తనిఖీ చేశారు. పక్కదారి పట్టకుండా రేషన్ సరుకులను అర్హులకు పంపిణీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఏదైనా పొరపాటు జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం



సన్మానం పొందిన మహిళా ఉపాధ్యాయులు

పలమనేరు, మార్చి9 : ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, కుటుంబం, సమాజాభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని యూటీఎఫ్ కార్యవర్గ సభ్యురాలు కె.దీనావతి పేర్కొన్నారు. శనివారం పలమనేరు బాలికోన్నత పాఠశాలలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబం, ఉద్యోగ నిర్వహణలోనూ ముందుండే స్త్రీలు, ఉద్యమాలలో కూడా కీలక పాత్ర పోషించినప్పుడే మన హక్కులను కచ్చితంగా సాధించుకోగలమన్నారు. అనంతరం డివిజన్ పరిధిలోని మహిళా టీచర్లను, అంగన్‌వాడీ కార్యకర్తలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి మణి గండన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీపీ ప్రకాష్, జిల్లా నాయకులు కృష్ణమూర్తి, బాబు, ప్రసన్నకుమార్, శశికుమార్, ప్రధానోపాధ్యాయులు ఈశ్వరప్రసాద్, ప్రజాసంఘాల సభ్యులు ఓబుల్‌రాజు, గిరిధరగుప్తా, డివిజన్ నాయకులు వేమచంద్రారెడ్డి, కోదండ రెడ్డి, హరికృష్ణ, మురళి, హరినాథ్, చెన్నకేశవులు, శేఖర్, మునిరాజ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు రూరల్ : సమాజంలో పురుషులకు సమానంగా మహిళలు ఎదుగుదల అభినందనీయమని డాక్టర్ మానస పేర్కొన్నారు. శనివారం స్థానిక ఉజ్జయిని పాఠశాలలో మహిళా దినోత్సవం సందర్భంగా పోస్టల్‌శాఖలో పని చేస్తున్న మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆటో నుంచి యుద్ద విమానాలు నడిపే స్థాయికి మహిళలు ఎదగడం అభినందనీయమన్నారు. అనంతరం ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పోస్టల్‌శాఖ సిబ్బంది నారాయణరెడ్డి, హేమలత, విజయకుమారి, భార్గవి, నళిని, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ-జనసేన కూటమి విజయం తథ్యం





జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ యువనేతలు, మిట్టపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నేతలు

రామకుప్పం, మార్చి 9: రానున్న ఎన్నికల్లో టీడీపీ-జనసేన కూటమి విజయాన్ని ఎవరూ ఆపలేరని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి నరేష్ తెలిపారు. శనివారం రామకుప్పంలో జనసేన శ్రేణుల సమావేశంలో వారు మాట్లాడుతూ టీడీపీ-జనసేన శ్రేణులు సమన్వయంతో పనిచేసి కూటమి ఘనవిజయానికి కృషి చేయాలన్నారు. చంద్రబాబుకు లక్షమెజారిటీ లక్ష్యాన్ని సాకారం చేయాలన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు మునస్వామి, పత్రనారాయణాచారి, ఆనందరెడ్డి, నరసింహులు, రామ్మూర్తి, మహ్మద్‌రఫీ, రామకృష్ణప్ప, వెంకటరమణ, జనసేన నాయకులు హరీష్, పవన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ యువనేతలు జనసేన తీర్థం పుచ్చుకున్నారు.

టీడీపీ ఇంటింటా ప్రచార హోరు

మండల పరిధి మిట్టపల్లెలో మాజీ ఎంపీపీ ఆంజినేయరెడ్డి, కొళ్ళపల్లెలో తెలుగురైతు నియోజకవర్గ అధ్యక్షుడు చలపతి, మాజీ వైస్‌ఎంపీపీ చిన్నకృష్ణ, రామకుప్పంలో మాజీ సర్పంచు రామకృష్ణప్ప ఆధ్వర్యంలో నేతలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వైసీపీ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, టీడీపీ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఆయా కార్యక్రమాల్లో నేతలు కొళ్ళపల్లె బాబు, మునస్వామిశెట్టి, విజయ్‌కుమార్, విజయ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులు, నవీన్, సుబ్బయ్య, బాలరాజు, మంజునాథ్, అమరనాథ్, సతీష్, అవినాశ్, శంకర్, గోవిందప్ప పాల్గొన్నారు.

వైసీపీ నుంచి జనసేనలో చేరికలు

రామకుప్పం మండలానికి చెందిన పలువురు వైసీపీ యువనేతలు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శనివారం రామకుప్పంలో జరిగిన జనసేన బూత్ కమిటీల కన్వీనర్లు, ముఖ్య నేతల సమావేశంలో వైసీపీ యువనేతలు మంజునాథ్, మణినాయక్, మేఘనాథ్, సుందర్, హరిబాబు, మధు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నేతలు రామూర్తి, వేణు, రామకుప్పం మండల నేతలు హరీష్, పవన్, శ్రీకాంత్, షహీన్నా, రఘు, మునిరాజు. సోమూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

మఠం పంచాయతీ పరిధిలో..

శాంతిపురం : మఠం పంచాయతీ పరిధిలోని సంతూరు, కేపీ మిట్ట, ఎం.శాంతంపల్లె, గంగతిమ్మనపల్లె, జీడిగుట్ట, పొన్నేపల్లె, మఠం, చిట్టేపల్లె, రామనాథపురం గ్రామాల్లో శనివారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్‌బాబు, మండల టీడీపీ అధ్యక్షుడు భాష్యం విశ్వనాథ్‌నాయుడు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను మహిళలకు అందించి మహాశక్తి పథకాలు గురించి వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు ఉదయకుమార్, విజయరామిరెడ్డి, చంద్రశేఖర్, మణి, బాలు, వెంకటరమణబాబు, నారాయణరెడ్డి, జయరామిరెడ్డి, విజయకుమార్, బసవరాజు, జయపాల్, గంట్లప్ప, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వీరభద్రస్వామికి పూజలు





పుంగనూరుపురవీధుల్లో ఊరేగుతున్న వీరభద్రస్వామి, విన్యాసాలు చేస్తున్న వీరశైవులు

పుంగనూరు, మార్చి9: పట్టణంలోని కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్యెస్ ఆవరణలో అగ్నిగుండం ఏర్పాటు చేసి వీరశైవలింగాయితులు వివిధ రకాల విన్యాసాలు, నాట్యం చేస్తూ అగ్నిగుండంలో నడుచుకుంటూ వెళ్లారు. స్వామి వారిని ప్రత్యేక పల్లకిలో పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు ఉపవాసాలతో స్వామి వారికి పూజలు చేసి మొక్కులు తీర్చుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

అగస్తీశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

పుంగనూరు రూరల్ : మండలంలోని నెక్కుంది సమీపంలో వెలసిన అగస్తీశ్వరస్వామి శనివారం సింహవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు రాజన్నదీక్షితులు, సోమశేఖర్‌దీక్షితులు, చంద్రశేఖర్‌దీక్షితులు అగస్తీశ్వరస్వామిని అలంకరించి హోమాలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో సింహవాహనంపై ప్రతిష్ఠించి ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేశారు. భక్తులు ఉపవాసాలతో స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి 3గంటల సమయంలో స్వామి వారికి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు. ఆలయ కమిటీ ఛైర్మన్ రామనారాయణరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం



శాంతిపురం, మార్చి9: మండల పరిధిలోని దండికుప్పంలో వెలిసిన వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించారు. శనివారం దండికుప్పం కొండపైన వెలిసిన శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు భారీగా తరలి రావడంతో కొండంతా జనసంద్రంగా మారింది. రాత్రి స్వామి అమ్మవార్ల ఉత్సవర్లను గ్రామంలో ఊరేగించారు. జంగాలపల్లెలో వీరభద్రస్వామి ఉత్సవాలను గ్రామస్తులు జరుపుకొన్నారు.

కాశీవిశ్వేశ్వరుడికి విశేష పూజలు



రామకుప్పం, మార్చి 9: మహాశివరాత్రిని పురస్కరించుకుని రామకుప్పంలోని అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఉదయం విశేషపూజలు జరిగాయి. పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని, స్వామి వారిని దర్శించుకున్నారు. అమెరికాలో స్థిరపడ్డ ఎన్‌ఆర్‌ఐ రాము ఆధ్వర్యంలో ఆలయ నిర్వాహకులు మధ్యాహ్నం ఉత్సవర్లను పుష్పాలంకృత పల్లకీలో మాడ వీధుల్లో ఊరేగించారు.

సవాళ్లను మహిళలు సమష్టిగా ఎదుర్కోవాలి

చిత్తూరు రూరల్, మార్చి 9: సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను సమష్టిగా ఎదుర్కోవాలని డాక్టర్ పార్వతి భట్ పిలుపునిచ్చారు. శనివారం చిత్తూరులోని అపోలో వైద్య కళాశాలలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళలపై ఇంకా వివక్ష కొనసాగుతోందన్నారు. మహిళా సాధికారతకు కృషి చేస్తే ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆమె పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. వ్యాపారవేత్త బెంగళూరులోని సింధూరి హోటల్స్ ఎండీ సుచరితను అపోలో యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఆమెతో పాటు 50 మంది అధ్యాపకులను సన్మానించి, జ్ఞాపికను అందజేశారు.

నగలకు మెరుగు పెడతామని చోరీ

పూతలపట్టు, మార్చి 9: వెండి, బంగారు నగలకు మెరుగుపెడతామని ఓ మహిళను మోసగించి బంగారు నగలు చోరీచేసిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుల కథనం మేరకు ... మండలంలోని పి. కొత్తకోట గ్రామానికి చెందిన ఓ మహిళ ఒంటరిగా ఇంటివద్ద ఉండగా, గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు వచ్చి వెండి, బంగారు నగలకు మెరుగుపెడతామంటూ ఆమెను నమ్మబలికారు. దీంతో ఆమె ఇంట్లో వున్న ఒకటిన్నర సవర్ల బంగారు నగలను తీసుకొచ్చి వారి చేతికి ఇవ్వగా, వారు మెరుగుపెడుతున్నట్లు నటిస్తూ వెండి వస్తువులను కూడా తీసుకువస్తే వాటికి కూడా మెరుగుపెడతామని చెప్పారు. దీంతో ఆమె ఇంట్లోకి వెళ్లగా వీరిద్దరూ బంగారు నగలతో ఉడాయించారు. దీంతో ఆమె లబోదిబోమంటూ చుట్టుపక్కల వారికి చెప్పడంతో వారు సమీప ప్రాంతాల్లో వెతికినా కూడా మోసగాళ్ల ఆచూకీ కనబడలేదు. దీంతో ఆ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

పోల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి సారించండి

పాలసముద్రం, మార్చి 9: టీడీపీ అభ్యర్థి డాక్టర్ థామస్ గెలుపే ధ్యేయంగా ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి భీమనేని చిట్టిబాబు నాయుడు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని వనదుర్గాపురం, ఎస్‌ఆర్‌ఆర్ కండ్రిగ పంచాయతీ పరిధిలో కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ రోజు ప్రతి ఓటరు వచ్చి ఓటుహక్కు వినియోగించుకునేటట్లు చూడాలన్నారు. వైసీపీ ప్రభుత్వ అరాచకాల గురించి వివరించి ఓటర్లు టీడీపీ వైపు మొగ్గు చూపేటట్లు చూడాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు శేఖర్‌రాజు, వాసు నాయుడు, సాయిరాం ప్రసాద్, గోవిందరాజులు పాల్గొన్నారు.

అంకాల పరమేశ్వరికి రూ.75వేల విరాళం

చిత్తూరు కల్చరల్, మార్చి 9: నీవానది సమీపంలోని శ్మశానంలో శనివారం జరిగిన మయాన (దక్షసంహార) సేవ నిర్వహణకు జీజేఎం ట్రస్టు ఆధ్వర్యంలో రూ.25 వేలు, అంకాల పరమేశ్వరి అమ్మవారి ఆలయాభివృద్ధికి మరో రూ.75 వేలను ట్రస్టు నిర్వాహకులు వితరణ చేశారు. మయాన సేవ సందర్భంగా స్థానిక యువత రాజా, చిరంజీవి, సుధాకర్, సతీష్, వేణుగోపాల్‌గుప్తా, శరవణ, వినోద్, కుమారవేలు భక్తులకు అన్నదానం చేశారు. పలువురు దాతలు భక్తులకు మజ్జిగ, చల్లని పానీయాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కే.ఎం. కుమార్, వేలాయుధం, ముత్తు, సురేష్‌లత, భక్తులు పాల్గొన్నారు.

18న రామానుజ గోష్టి

చిత్తూరు కల్చరల్, మార్చి 7: స్థానిక కోదండరామాలయంలో ఈనెల 18న రామానుజ అయ్యాంగార్‌లకు తిరుమంజనం, ఆరుద్ర నక్షత్ర పూజలు, రామానుజ గోష్టి నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు వేణుగోపాల్ తెలిపారు. కార్యక్రమంలో నగరంలోని బ్రాహ్మణులు, భాగవత్తోములు, అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

కమనీయంగా శివపార్వతుల కల్యాణం



సోమల, మార్చి 9: సోమల మండలం దుర్గం కొండలో కొలువుదీరిన గార్గేయ మునీశ్వరస్వామి ఆలయంలో శివ పార్వతుల కల్యాణోత్సవం కమనీయంగా జరిగింది. ఆలయ కల్యాణ మండపంలో అర్చకులు త్రివిక్రమ రామారావు శాస్త్రోక్తంగా స్వామివారికి కల్యాణం నిర్వహించారు. అనంతరం కొండపై పల్లకీలో ఊరేగించారు. భక్తులు కర్పూరనీరాజనాలతో మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

అర్ధనారీశ్వరిగా వైష్ణవిదేవి



చౌడేపల్లె, మార్చి9: పుదిపట్లలో వెలసిన వైష్ణవిదేవి భక్తులకు అర్ధనారీశ్వర అలంకారంలో దర్శనం ఇచ్చారు. శనివారం శివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకుని అమ్మవారికి ఆలయ నిర్వహకులు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అర్ధనారీశ్వర అలంకారంలో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆలయ నిర్వహకులు వినోద్‌కుమార్‌రెడ్డి, శ్రావణిలు భక్తులకు అన్నదానం నిర్వహించారు.

సోమలలో సోలార్ వీధిలైట్లు

సోమల, మార్చి 9: మండలంలోని ప్రధాన కూడళ్లు, ఆలయాల వద్ద సోలార్ వీధి లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు వైస్ ఎంపీపీ ప్రభాకర్ తెలిపారు. శనివారం సోమల వారపు సంత, ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం, అభయాంజనేయస్వామి ఆలయం, బోయకొండ గంగమ్మ ఆలయం, పలు ఎస్టీ కాలనీల్లో సోలార్ లైట్లు ఏర్పాటు చేశారు. సోమల, నడింపల్లె, ఇరికిపెంట పంచాయతీల్లో 40 లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

వైభవంగా లింగోద్భవం



పలమనేరు, మార్చి 9 : పలమనేరు కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం అర్ధరాత్రి స్వామి వారి లింగోద్భవ కార్యక్రమాన్ని అర్చకులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించిన అనంతర భక్తులను దర్శనానికి అనుమతించారు.

సీతమ్మ గుట్టపై శివరాత్రి తిరునాళ్ల



సదుం, మార్చి9: శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక సీతమ్మ గుట్టపై వెలసిన శివాలయం వద్ద తిరునాళ్ల నిర్వహించారు. గుట్ట కింద ఉన్న వినాయక స్వామి ఆలయ సమీపంలో యువత ఉట్లోత్సవం, అన్నదానం నిర్వహించారు. మండలం లోని ఊటుపల్లెలో వెలసిన మల్లేశ్వర ఆలయంలో చాందిని బండ్ల ఊరేగింపు, దేవరెద్దుల ప్రదర్శన, ధ్వజస్తంభ ఆరాధన నిర్వహించారు.

213 మందికి కళ్లద్దాల మంజూరు

సోమల, మార్చి 9: మండలంలోని పలుచోట్ల సురక్ష కార్యక్రమంలో కంటిపరీక్షలు చేయించుకున్న 213 మందికి కళ్ల జోళ్లు మంజూరైనటు ఎంపీడీవో వరప్రసాద్ తెలిపారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ వైద్యులు నరసింహులు కళ్ల జోళ్లు అందజేశారు. ఎంపీహెచ్‌వో అమరనాథ్, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు సీఎం కావాలని తెలుగు యువత నాయకుల పూజలు

కల్లూరు, మార్చి 9: పులిచెర్ల మండలం పోశంవారిపల్లి పంచాయతీ దిన్నెపాటి ఎస్సీ కాలనీలోని వినాయకస్వామి ఆలయంలో శనివారం తెలుగుయువత ఆధ్వర్యంలో చంద్రబాబు సీఎం కావాలని పూజలు నిర్వహించారు. తెలుగుయువత నాయకులు సురేంద్రబాబు, వినాయక, కిరణ్‌కుమార్, రవి, ఏకాంబరం, బాలకృష్ణ, గణేష్, సునీల్, జీవరాజ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

11న మున్సిపల్ సమావేశం

పుంగనూరు, మార్చి9: ఈనెల 11న మున్సిపల్ సమావేశం నిర్వహించనున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ అలీంబాషా తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ సమావేశానికి కౌన్సిలర్లు, అధికారులు హాజరుకావాలని కోరారు.

సోడిగానిపల్లెలో హైమాస్ లైట్ల ప్రారంభం

గుడుపల్లె, మార్చి 9: సోడిగానిపల్లె పంచాయతీలోని గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసి హైమాస్ లైట్లను ఎంపీపీ వరలక్ష్మి ప్రారంభించారు. ఎంపీ రెడ్డెప్ప నిధులు రూ.12.50 లక్షలతో సోడిగానిపల్లె, మల్లేపల్లె, అలుగుమానుపల్లె, దిన్నేపల్లె, చిగర్లపల్లె గ్రామాల్లో ఐదు హైమాస్ లైట్లను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కృష్ణమూర్తి, సర్పంచ్ లు సుశీల, చంద్రాయన్, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, ఎంపీటీసీ నారాయణస్వామి, హరినాథ్ రెడ్డి, సంపంగి తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస వనానికి ఆకతాయిలు నిప్పు



గుడుపల్లె, మార్చి 9: ద్రావిడ విశ్వవిద్యాలయం వద్దనున్న శ్రీనివాస వనానికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో మంటలు వ్యాప్తి చెంది ఏపుగా పెరిగిన అకేషియా చెట్లు అగ్నికి ఆహుతయ్యాయి. అటవీ ప్రాంతం కావడం, రోడ్డు మార్గం కూడా లేకపోవడంతో మంటలను అదుపుచేయకపోయారు. స్థానికులు బిందెలతో నీటికి తీసుకుకొచ్చి కొంతవరకు అదుపు చేసినా ఆ తరువాత మళ్లీ మంటలు రేగాయి. సుమారు పది ఎకరాల్లో ఉన్న వృక్షాలు కాలిపోయాయి.

టీడీపీలో చేరికలు



వైసీపీ నుంచి టీడీపీలో చేరిన వారితో భానుప్రకాష్

నగరి, మార్చి 9: నగరి పట్టణ పరిధిలోని 7వ వార్డు కౌన్సిలర్ గాయత్రి భర్త రామకృష్ణారావు తన అనుచరులతో కలిసి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గాలి భానుప్రకాష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. నగరి టీడీపీ కార్యాలయంలో శనివారం వారు భానుప్రకాష్ చేతుల మీదుగా టీడీపీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. రామకృష్ణారావుతో బాటు కృష్ణమూర్తి, లోకనాథం, పయని, మునిశేఖర్, మేఘవర్మ, భాను, పొల్లిణం, పురుషోత్తం, నాగభూషణం, దేవరాజులు, అశోక్, లక్ష్మీపతి, కన్నయ్య, పెరుమాల్‌రెడ్డి, గిరి బాబు, వెంకటేష్, శరవణలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు రమేష్ బాబు, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, గుణ శేఖర్, జ్యోతి నాయుడు, టీఎన్‌టీయూసీ బాలాజీ, రుక్కుం బాలాజీ, అల్లి ముత్తు, నారాయణస్వామి నాయుడు, వెంకటాచలం, కేశవులు, సుబ్బులు నాయుడు, వెంకటరత్నం, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని నగరి నియోజకవర్గ పార్టీ అభ్యర్థి గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. పట్టణంలోని తొమ్మిదవ వార్డు నెత్తంకండ్రిగలో శని వారం ఇంటింటికెళ్లి బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేసి, సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి, నిలువునా దోచుకున్న ఘనుడు జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన విమర్శించారు. సైకిల్ గుర్తుకు ఓటేసి నగరిలో భానుప్రకాష్‌ను ఎమ్మెల్యేగా, చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా గెలిపించాలని అభ్యర్థిం చారు. మహేంద్రబాబు, గుణశేఖర్, కృష్ణారెడ్డి, బాలాజీ, నాగరాజు, మాణిక్యవా సన్, మదివన్నన్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గట్రాళ్లమిట్టలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

గుడిపాల, మార్చి 9: రానున్న ఎన్నికల్లో టీడీపీకి ఓటువేసి గెలిపిస్తే మీ భవిష్యత్తుకు చంద్రబాబు ష్యూరిటీగా నిలుస్తారని మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, కార్యదర్శి కిట్టు అన్నారు. మండలంలోని గట్రాళ్లమి ట్టలో శనివారం బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వ హించి, కరపత్రాలను పంపిణీ చేశారు. టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

'గురజాల'ను గెలిపించుకుందాం

● మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్



మాట్లాడుతున్న ఏఎస్ మనోహర్, పక్కనే గురజాల

చిత్తూరు సిటీ, మార్చి 9: చిత్తూరు నియోజకవర్గ టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి గురజాల జగన్మోహన్‌ను గెలిపించుకుందాం అని మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్ పిలుపునిచ్చారు. శనివారం ఏఎస్ మనోహర్ నివాసంలో ఆయన అభిమానులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఏఎస్ మనోహర్ మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు తనతో ఫోన్‌లో మాట్లాడారని తెలిపారు. గురజాల జగన్మోహన్ విజయం కోసం కృషిచేయా లని చెప్పారన్నారు. జగన్మోహన్ ప్రజలకు సేవ చేస్తారని అన్నారు. వైసీపీ అరాచక పాలనను అరికట్టాలంటే టీడీపీ, జనసేనకే సాధ్యమని చెప్పారు. గుర జాల జగన్మోహన్ మాట్లాడుతూ తనపై నమ్మకముంచి మద్దతు తెలిపినం దుకు ఏఎస్ మనోహర్‌కు, ఆయన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి తనను భారీ మెజారిటీతో గెలి పించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ కార్పొరే టర్ వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సేవ చేయడానికే వైద్యశిబిరం



రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

నగరి, మార్చి 9: నిరుపేదలకు సేవ చేసేందుకు గాను రామలక్ష్మి వైద్యశా లతో కలిసి ఉచిత వైద్యశిబిరం నిర్వహించినట్లు నగరి యూనియన్ బ్యాంక్ మేనేజర్ యువరాజ్ పేర్కొన్నారు. నగరి పట్టణంలోని ఏకేఎస్ కల్యాణ మండ పంలో యూనియన్ బ్యాంకు, శ్రీపెరంబూదురుకు చెందిన రామలక్ష్మి వైద్యశాల ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 14 మంది ప్రత్యేక వైద్యనిపుణులచే నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 1500 మందికి వైద్యసే వలు అందించారు. రోగులను పరీక్షించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.

పాఠశాలకు కంప్యూటర్ వితరణ



కంప్యూటర్, ప్లేట్లు అందచేస్తున్న రామచంద్రయ్య, మునిలక్ష్మి దంపతులు

గుడిపాల, మార్చి 9: మండలంలోని సి. బండపల్లి గ్రామస్తులు రామచం ద్రయ్య, మునిలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ప్రాథమికోన్నత పాఠశాలకు రూ.లక్ష విలువ చేసే కంప్యూటర్, విద్యార్థులకు ప్లేట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో గణపతి మాట్లాడుతూ దాతలు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవి, ఉపాధ్యాయులు విజయశేఖర్, రూపవతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం



పాల్గొన్న విజయానందరెడ్డి సతీమణి ఇందుమతి తదితరులు

చిత్తూరు, మార్చి 9: నగరంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో యశ్వంత్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయానందరెడ్డి, ఆయన సతీమణి ఇందు మతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవ కేక్‌ను కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. ఆ సంఘ అధ్యక్షురాలు భారతి, మాజీ మున్సిపల్ చైర్మన్ సరళామేరి, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

పాలసముద్రం, మార్చి 9: మహిళలు ఆర్థికంగా ఎదిగి కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఉండాలని రూరల్ యాక్షన్ సంస్థ ప్రతినిధి చిట్టిబాబు పేర్కొన్నారు. మండలంలోని వీర్లగుడి, ఆముదాల గ్రామాల్లో మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకుని శనివారం నెహ్రూ యువకేంద్రం, రూరల్ యాక్షన్ సంస్థ ఆధ్వర్యంలో మహిళా సాధికారిత కోసం ర్యాలీ నిర్వహించారు. రాజకుమారి, శిరీష, భాగ్యలక్ష్మి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

చిత్తూరు

జీడీ నెల్లూరు/పూతలపట్టు/నగరి

నగలకు మెరుగుపెడతామని చోరీ

పూతలపట్టు, మార్చి 9: వెండి, బంగారు నగలకు మెరు గుపెడతామని ఓ మహిళను మోసగించి బంగారు నగలు చోరీచేసిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధి తుల కథనం మేరకు వివరాలు... మండలంలోని పి. కొత్త కోట గ్రామానికి చెందిన ఓ మహిళ ఒంటరిగా ఇంటివద్ద ఉండగా, గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు వచ్చి వెండి, బంగారు నగలకు మెరుగుపెడతామంటూ ఆమెను నమ్మబ లికారు. దీంతో ఆమె ఇంట్లో వున్న ఒకటిన్నర సవర్ల బంగారు నగలను తీసుకొచ్చి వారి చేతికి ఇవ్వగా, వారు మెరుగుపెడుతున్నట్లు నటిస్తూ వెండి వస్తువులను కూడా తీసుకువస్తే వాటికి కూడా మెరుగుపెడతామని చెప్పారు. దీంతో ఆమె ఇంట్లోపలికి వెళ్లగా వీరిద్దరూ బంగారు నగలతో ఉడాయించారు. దీంతో ఆమె లబోదిబోమంటూ చుట్టుప క్కల వారికి చెప్పడంతో వారు సమీప ప్రాంతాల్లో వెతికినా కూడా మోసగాళ్ల ఆచూకీ కనబడలేదు. దీంతో ఆ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభం

గంగాధరనెల్లూరు, మార్చి 9: మండలంలోని పెద్దకాల్వ పంచాయతీలో ఎల్లమరాజుపల్లె వద్ద ఆర్‌బీకే, వెల్‌నెస్ క్లినిక్ భవనాలను, బస్‌షెల్టర్‌ను, సీసీరోడ్డును, మినరల్ వాటర్ ప్లాంట్‌ను, చెర్లోపల్లె వద్ద సచివాలయ భవనాన్ని, తూగుం డ్రంలో సచివాలయ, ఆర్‌బీకేల పక్కాభవనాలను డిప్యూటీ సీఎం నారాయణస్వామి శనివారం ప్రారంభించారు. చెర్లో పల్లె వద్ద జగన్ ఫొటోతో పాటు ఫ్యానుగుర్తు కలిగిన ప్లకార్డు లను మహిళల చేతికి ఇచ్చి జగన్‌కి జై, మన గుర్తు ఫ్యాన్ అంటూ నినాదాలు చేయించారు. తూగుండ్రంలో ఫ్యాన్‌గు ర్తుకు ఓటేయ్యడానికి సిద్ధం, జై జగనన్న అంటూ నినాదాలు చేయించుకోవడం విశేషం. ఎంపీ రెడ్డెప్ప, జడ్పీ సీఈవో గ్లోరియా, ఎంపీపీ అబ్బూ అనిత, వైస్ ఎంపీపీ హరిబాబు, ఎంపీడీవో భాస్కర్, డాక్టర్ ప్రవీణ్, ఏవో వందన, సీహెచ్‌వో శ్రీనివాసులు, ఎంపీటీసీలు వాణిశ్రీ, కేశవులు, దూర్వాసులు, పెద్దకాల్వ సర్పంచ్ ఏకాంబరం, తూగుండ్రం సర్పంచ్ శ్రీబాబు, కన్నడ సినిమా నటుడు ఆదికేశవరెడ్డి, వైసీపీ సమ న్వయకర్త కృపాలక్ష్మి, పూర్ణచంద్రారెడ్డి, చిన్నమరెడ్డి, గుణా రెడ్డి, బలరామిరెడ్డి వెంకటరెడ్డి, పట్టాభిరెడ్డి, సురేంద్రరెడ్డి, లోకనాధమండడి, మోహన్‌రెడ్డి, చిట్టిబాబు మొదలి, జాన్ సుందరం, గోవిందరెడ్డి, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

చేయూత చెక్కు పంపిణీ

శ్రీరంగరాజపురం, మార్చి 9: మండల పరిషత్ కార్యా లయ ఆవరణలో శనివారం వైఎస్ఆర్ చేయూత నాలుగో విడతకు గాను రూ.3.68 కోట్ల చెక్కును మహిళలకు డిప్యూటీ సీఎం నారాయణస్వామి పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో డీసీసీబీ డైరెక్టర్ బాలసుబ్రమణ్యంరెడ్డి, సర్పంచ్ హరితకుప్పయ్య, జడ్పీటీసీ రమణప్రసాద్‌రెడ్డి, మాజీ జడ్పీ టీసీ గురవారెడ్డి, జనార్దన్, మణి, పాల్గొన్నారు.

ఆర్‌ఓ ప్లాంటు ప్రారంభం

నగరి, మార్చి 9: నగరి మండల పరిధిలోని బుగ్గ అగ్ర హారం నుంచి చిన్నల్లూరు పంచాయతీకి పైప్‌లైన్‌ను, ఆర్ఓ ప్లాంటును మంత్రి రోజా శనివారం ప్రారంభించారు. కార్యక్ర మంలో ఎంపీపీ భార్గవి, వైస్‌ఎంపీపీలు కన్నెప్పన్, ఢిల్లీ, పీప సీఎస్‌చైర్మన్ తిరుమలరెడ్డి, దినకర్‌రెడ్డి పాల్గొన్నారు.

విజయపురం: మండలంలోని ఆలపాకం, కళియంబా కంలో సచివాలయాన్ని మంత్రి రోజా ప్రారంభించారు. కళి యంబాకం చెరువు కట్ట పనులకు భూమిపూజ చేసి, రైతు భరోసా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆర్బీకే చైర్మన్ గుణ శేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు విద్యాభాస్కర్‌రెడ్డి, మమతా శ్రీరాము లురెడ్డి, బాబు, వైస్ ఎంపీపీ బాలాజీ, ఎంపీటీసీ రాజగో పాల్, ఎంపీడీవో బ్రహ్మయ్య, తహసీల్దార్ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

నిండ్ర: మండలంలోని నెట్టేరిలో రూ.45 లక్షలతో నిర్మిం చిన సచివాలయ నూతన భవనాన్ని మంత్రి రోజా ప్రారం భించారు. పేదలకు ఇంటి స్థలాలు అందజేశారు. ఎంపీపీ దీప, తహసీల్దారు నాగమణి, నాయకులు శ్యాంలాల్, వేణు రాజు, బాబు రెడ్డి, దినేష్, మునికృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఆలయం వద్ద అన్నదానం

కార్వేటినగరం, మార్చి 9: టీటీడీ వేణుగోపాలస్వామి ఆలయం వద్ద శనివారం 100 మంది భక్తులకు అన్నదానం చేశారు. అన్నదానం చేసేందుకు ఆసక్తి ఉన్న భక్తులు ముందుగా తమ పేర్లను ఆలయంలో నమోదు చేసుకోవా లని ఆలయ ఇన్‌స్పెక్టర్ సురేష్‌కుమార్ కోరారు.

చర్చికి రూ.25వేల విరాళం



విరాళాన్ని అందజేస్తున్న పార్థసారథి నాయుడు

గంగాధరనెల్లూరు, మార్చి 9: గంగాధరనెల్లూరు మండలం నెల్లేపల్లె దళితవాడలో కొత్తగా నిర్మిస్తున్న చర్చికి గాను చిత్తూరు మాజీ కౌన్సిలర్ పార్థసారథి నాయుడు రూ.25వేలు విరాళాన్ని చర్చి సభామనేగర్ డానియేల్‌కు శని వారం అందజేశారు. పేటనత్తం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోటి పాల్గొన్నారు.

మైక్ సెట్ వితరణ



మైక్‌సెట్ అందచేస్తున్న గురుసాల కిషన్‌చంద్

వెదురుకుప్పం, మార్చి 9: వెదురుకుప్పం మండలం తిప్పి నాయుడుపల్లె పంచాయతీ టీఎన్‌కాలనీలో మహా శివరా త్రిని పురస్కరించుకుని ఆ కాలనీ వాసులకు నియోజకవర్గ టీడీపీ ఎన్ఆర్ఐ కో-ఆర్డినేటరు గురుసాల కిషన్‌చంద్ శని వారం మైక్ సెట్‌ను వితరణ చేశారు. ఆయన వెంట టీడీపీ మండలాధ్యక్షులు కామసాని లోకనాథరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు ఉపేంద్ర, నాయకులు గురుసాల వెంకటస్వామి, రావిళ్ల వెంకటాద్రి నాయుడు, షణ్ముగం, విజయనరసింహా రెడ్డి, సుధాకర్, గోవింద్, హేమంత్ పాల్గొన్నారు.

ఆత్మలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు



అన్నదానం చేస్తున్న భక్తులు

శ్రీరంగరాజపురం, మార్చి 9: పుల్లూరు క్రాస్‌లోని పల్లేరు కాయల కోనలో వెలసిన ఆత్మలింగేశ్వరుడికి మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారికి పాలాభిషేకం, బిల్వార్చన, హోమం నిర్వహిం చారు. వచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్యామల మోహ న్ నాయుడు, బ్రహ్మా నాయుడు, సర్పంచ్ హరితకుప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చా

● గురజాల జగన్మోహన్



సంఘీభావం తెలుపుతున్న టీడీపీ, జనసేన నేతలు

చిత్తూరు సిటీ, మార్చి 9: ప్రజా సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చానని టీడీపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ చెప్పారు. శనివారం నగరంలోని మురకంబట్టులో 1,2,3,4,50 డివిజన్లకు సంబం ధించిన టీడీపీ, జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణ యాలవల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. టీడీపీ ప్రభు త్వంలోనే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. తనపైన విశ్వాసంతో నియోజకవర్గ ప్రజలు టీడీపీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్సీ దొరబాబు, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, మాజీ మేయర్ కటారి హేమలత, నేతలు చంద్రప్రకాష్, సీఆర్ రాజన్, కాజూరు బాలాజీ, వెంకటేష్ యాదవ్, కోదండయాదవ్, గుడిపాల బాలాజీ, గురజాల సందీప్, త్యాగరాజన్, డివిజన్ ఇన్చార్జ్‌లు ఎల్‌ఐసీ గోపి, కృష్ణ మూర్తి, ఉదయ, గోపాలకృష్ణ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన తాగునీరు అందించండి



దళితవాడ వద్ద ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్

కార్వేటినగరం, మార్చి 9: కార్వేటినగరం మండలం, ఆర్‌కేవీబీ పేట గ్రామ పంచాయతీ పరిధిలోని రాజులకండ్రిగ దళిత వాడ వద్ద ఏర్పాటు చేసిన మిన రల్ వాటర్ ప్లాంట్ నుంచి స్వచ్ఛమైన నీరు రావడం లేదు. ఏడాది క్రితం డిప్యూటీ సీఎం నారాయణస్వామి స్వచ్ఛమైన నీటిని అందించేందుకు నిర్మిం చిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిం చారు. ఆ ప్లాంట్ నుంచి మంచి నీరు రావ డం లేదని స్థానిక దళితవాసులు వాపోతు న్నారు. ఎండలు మండుతున్న వేళ స్వచ్ఛ మైన మంచినీరు కొళాయిల ద్వారా వస్తుం దని ఆశించిన దళితులకు నిరాశే మిగిలిం ది. గ్రామ సచివాలయ అధికారులు కూడా పట్టించుకోకపోవడం పట్ల స్థానికులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మిన రల్ వాటర్ ప్లాంట్ నుంచి స్వచ్ఛమైన నీరు వచ్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవా లని దళితవాసులు కోరుతున్నారు.

కాణిపాకంలో ఘనంగా గ్రామోత్సవం



ఐరాల(కాణిపాకం), మార్చి 9: కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయానికి అనుబంధ ఆలయమైన మణికంఠేశ్వరాల యంలో శనివారం గ్రామోత్సవాన్ని ఉభయదారులు, ఆలయ అధి కారులు ఘనంగా నిర్వహించారు. వేకువ జామున లింగోద్భవ దర్శనానంతరం స్వామికి అభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాణిపాకానికి చెందిన విజయ్, మూర్తి ఉభయ దారులుగా వ్యవహరించారు. అనంతరం శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను వృషభ వాహనంపై ఉంచి, కాణిపాకం పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు స్వామికి కాయ, కర్పూరం అందించారు.

అన్నక్యాంటీన్‌లో అన్నదానం

పూతలపట్టు, మార్చి 9: మండల కేంద్రంలోని అంబేడ్కర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన అన్నక్యాంటీన్‌లో ఎన్ఆర్ఐ నేత ఊట్ల శ్యామసుందరరావు, ఊట్ల నాగరాజులు నాయుడు, హేమా ద్రినాయుడు కుటుంబ సభ్యులు భోజనం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఏకాంబరం, సుధాకర్, వీరభ ద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

18న రామానుజ గోష్టి కార్యక్రమం

చిత్తూరు కల్చరల్, మార్చి 9: స్థానిక కోదండరామాలయంలో ఈనెల 18న రామానుజ అయ్యంగార్‌లకు తిరుమంజనం, ఆరుద్ర నక్షత్ర పూజలు, రామానుజ గోష్టి నిర్వహించను న్నట్లు ఆలయ అర్చకులు వేణుగోపాల్ తెలిపారు. కార్యక్రమంలో నగరంలోని బ్రాహ్మణులు, భాగవత్తోములు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

సవాళ్లను మహిళలు సమష్టిగా ఎదుర్కోవాలి



మాట్లాడుతున్న సుచరిత

చిత్తూరు రూరల్, మార్చి 9: సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను సమష్టిగా ఎదుర్కోవాలని డాక్టర్ పార్వతి భట్ పిలుపునిచ్చారు. శనివారం చిత్తూరులోని అపోలో వైద్య కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు మహిళలు అంతరిక్షానికి వెళ్తున్నప్పటికీ సమా జంలో ఇంకా వారిపై వివక్ష కొనసాగుతోందన్నారు. సమాజంలో మార్పు వచ్చి మహిళా సాధికారతకు కృషి చేస్తే ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆమె పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. వ్యాపారవేత్త బెంగళూరులోని సిందూరి హోటల్స్ ఎండీ సుచరితను అపోలో యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఆమెతో పాటు 50 మంది అధ్యాప కులను సన్మానించి, జ్ఞాపికను అందజేశారు.

వైభవంగా శ్మశానకొల్ల ఉత్సవం



అమ్మవారికి హారతి ఇస్తున్న దృశ్యం

పాలసముద్రం, మార్చి 9: మండలంలోని సింహరాజుపురంలో శనివారం శ్మశానకొల్ల ఉత్సవాన్ని వైభవంగా నిర్వ హించారు. ఇక్కడ ప్రతి సంవత్సరం మహాశివరాత్రి మరుసటి రోజు శ్మశాన కొల్ల కార్యక్రమాన్ని నిర్వహించడం ఆన వాయితీ. ఈ సందర్భంగా గ్రామస్థులు అమ్మవారి ఊరేగింపు నిర్వహించి, శ్మశా నంలో పూజలు చేశారు. పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

గుడిపాల: మండలంలోని బొమ్మసముద్రం గ్రామంలో శనివారం అంకాలపరమే శ్వరి 100వ శ్మశానకొల్ల మహోత్సవాన్ని నిర్వాహకులు ఆవిశెట్టి, గ్రామస్థుల సహకా రంతో వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. రాత్రి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. గ్రామపెద్దలు, నిర్వాహకులు ఆవిశెట్టి కుటుంబ సభ్యులు, దాతలు, భక్తులు పాల్గొన్నారు.

గ్యాస్‌ధర తగ్గించినా పాత ధర వసూలు చేస్తారా?



కొత్త ధరలకే సిలిండర్ ఇవ్వాలని గ్యాస్ అమ్మకం దారులతో వాదిస్తున్న సీపీఐ నాయకులు

నగరి, మార్చి 9: నగరి పట్టణంలోని మండపం వద్ద శనివారం గ్యాస్ సరఫరా దారులు పాత ధరలకే ఒక్కో సిలిండర్ రూ.980లకు అమ్ముతుండటంతో సీపీఐ నాయకులు కోదండయ్య, వేలన్ బాషా, నాగరాజులు గ్యాస్ అమ్మకం దారులను నిల దీశారు. కేంద్ర ప్రభు త్వం ఒక్కో సిలిండర్ ధర రూ.100 తగ్గిస్తూ శుక్రవారం అర్ధరాత్రి నుంచే అమలులోకి వస్తుందన్నారు. కానీ పుత్తూరు నుంచి వచ్చిన హెచ్‌పీ గ్యాస్‌వారు ఒక్కో సిలిండర్ ధర రూ.860 లకు అందించాల్సి ఉండగా, పాత ధరకే వినియోగదారులకు అందిం చడం విచారకరమన్నారు. సంబంధిత గ్యాస్ మేనేజర్‌తో మాట్లాడి కొత్త ధరలకే విని యోగదారులకు సిలిండర్ ఇప్పించారు.

థామస్ గెలుపే ధ్యేయంగా పనిచేయండి



మాట్లాడుతున్న చిట్టిబాబు నాయుడు

పాలసముద్రం, మార్చి 9: గంగాధరనెల్లూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి డాక్టర్ థామస్ గెలుపే ధ్యేయంగా ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి భీమనేని చిట్టిబాబు నాయుడు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని వనదుర్గాపురం, ఎస్ఆర్ఆర్ కండ్రిగ పంచాయతీ పరిధిలో వున్న పోలింగ్ బూత్‌లకు సంబంధించి కార్యకర్తలు, నాయకు లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ రోజు ప్రతి ఓటరు వచ్చి ఓటుహక్కు వినియోగించుకునేటట్లు చూడాలన్నారు. వైసీపీ ప్రభుత్వ అరాచ కాల గురించి వివరించి ఓటర్లు టీడీపీ వైపు మొగ్గు చూపేటట్లు చూడాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు శేఖర్‌రాజు, వాసు నాయుడు, సాయిరాం ప్రసాద్, గోవింద రాజులు, ఎన్. వెంకటరాజు, కంఠం ప్రతాప్ నాయుడు, జె. విజయ్‌కుమార్, కార్యక ర్తలు పాల్గొన్నారు.

అంకాల పరమేశ్వరికి రూ.75వేల విరాళం

చిత్తూరు కల్చరల్, మార్చి 9: నీవానది సమీపంలోని శ్మశానంలో శనివారం జరి గిన మయాన (దక్షసంహార) సేవ నిర్వహణకు జీజేఎం ట్రస్టు ఆధ్వర్యంలో రూ.25 వేలు, అంకాల పరమేశ్వరి అమ్మవారి ఆలయాభివృద్ధికి మరో రూ.75 వేలను ట్రస్టు నిర్వాహకులు విరాళం అం దచేశారు. మయాన సేవ సందర్భంగా స్థానిక యు వత రాజా, చిరంజీవి, సుధాకర్, సతీష్, వేణుగోపాల్‌గుప్తా, శరవణ, వినోద్, కుమార వేలు భక్తులకు అన్నదానం చేశారు. పలువురు దాతలు భక్తులకు మజ్జిగ, చల్లని పానీయాలను పంపిణీ చేశారు. కార్యక్ర మంలో కే.ఎం. కుమార్, వేలాయుధం, ముత్తు, సురేష్‌లత, భక్తులు పాల్గొన్నారు.



విరాళం అందచేస్తున్న జీజేఎం సంస్థ నిర్వాహకులు

కైలాసగిరి రావణబ్రహ్మ, శేష వాహనాలపై విహరించిన మొగిలీశ్వరుడు



బంగారుపాళ్యం, మార్చి 9: మొగిలీశ్వరస్వామి శనివారం వేకువ జామున కైలాసగిరి రావణబ్రహ్మ వాహనంపై భక్తు లకు దర్శనమిచ్చారు. ఈ కార్య క్రమానికి ఉభయదార్లుగా బెంగళూరుకు చెందిన సుధారాణి, వెంకట్‌రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహ రించారు. సంతానభాగ్యం కోసం పలువురు మహిళలు త్రిశూలతీర్థంలో స్నానమాచరించి స్వామివారి ముందు వరపడ్డారు. అనంతరం ఉత్సవ మూర్తులను వాహనంపై ఊరేగించారు. రాత్రి శేషవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. కొండేటివాండ్లవూరుకు చెందిన సుమతి, రంగనాథం నాయుడు కుటుంబసభ్యులు ఉభయదార్లుగా వ్యవహరించారు.

వైభవంగా పల్లకి సేవ



విశేష అలంకారంలో గౌరి సమేత చంద్రశేఖరస్వామి

చిత్తూరు కల్చరల్, మార్చి 9: గిరిం పేట శివగామి సుందరి సమేత చిదం బేశ్వరాలయంలో గత 12 రోజులుగా మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరి గాయి. శనివారం మహా శివరాత్రి ఉత్సవాలు ముగింపు కార్యక్రమాల్లో స్వామి అమ్మవార్లకు ఉత్సవ శాంతి, ఏకాంతసేవ నిర్వహించి, సాయంత్రం గౌరి సమేత చంద్రశేఖర స్వామికి పల్లకి సేవ నిర్వహించారు. గిరింపేట వాసులు స్వామి అమ్మవార్లకు కొబ్బరి కాయలు కొట్టి కర్పూర నీరాజనాలు సమర్పించుకున్నారు. పల్లకి సేవలో పాల్గొన్న భక్తులకు ఆలయ అర్చ కులు మహేష్ స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కమనీయంగా ఆది దంపతుల కల్యాణం

చిత్తూరు కల్చరల్, మార్చి 9: నగరంలోని కట్టమంచి కుళందేశ్వరాల యంలో మహా శివరాత్రి సందర్భంగా శనివారం శివపార్వతుల కల్యాణం అత్యంత కమనీయంగా జరిగింది. ఉత్సవంలో కార్పొరేటర్ హరిణి రెడ్డి, చుడా చైర్మన్ సి. పురుషోత్తంరెడ్డి, కట్టమంచి గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆలయ అర్చకులు కలవగుంట సిద్ధూ తీర్థ ప్రసాదాలను, అక్షింతలు, తలంబ్రాలు పంపిణీ చేశారు.

శాస్త్రోక్తంగా శివపార్వతుల కల్యాణోత్సవం



మంగళసూత్రాలను చూపుతున్న పురోహితుడు

వెదురుకుప్పం, మార్చి 9: మండలంలోని డీఆర్ఎస్‌కండ్రిగ సమీపం లోని అరుణగిరి క్షేత్రంలో కొలువై ఉన్న జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండ మల్లీశ్వరస్వామి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శని వారం శివపార్వతుల కల్యాణోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అంతకు ముందుగా శివలింగోద్భవ మహారుద్రాభిషేకం చేశారు. సాయంత్రం శివ పార్వతుల ఉత్సవమూర్తుల ఊరేగింపు నిర్వహించగా, ఇంటింటా కర్పూర హారతులను ఇచ్చారు. ఆవరణంలో అన్నమయ్య కీర్తనలను ఆలపించారు. అన్నదానం జరిగింది. అదేవిధంగా ఎగువ కన్నికాపురం సమీపంలో వెలసి ఉన్న మరకతవల్లీ సమేత స్వయంభు సిద్ధేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ధ్వజావరోహణం కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. బ్రాహ్మణపల్లె-మొండివెంగన పల్లె సమీపంలో ఉన్న సిద్ధేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చ నలు, అభిషేకాలు చేశారు. అన్నదానం చేశారు.

197 రామాపురంలో...



కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

గుడిపాల, మార్చి 9: గత రెండ్రోజులుగా మండలంలోని 197 రామాపురంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి ఉత్స వాల్లో భాగంగా జ్ఞానయజ్ఞేశ్వర ప్రసూనాంబ ఆలయంలో శివ పార్వతుల కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. మహిళలకు ఆలయ ధర్మకర్త ఆనంద్, పురోహితులు మహేష్ శర్మ బొందారాలను పంపిణీ చేశారు. శుక్రవారం అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ పూజ, పాలాభిషేకం నిర్వ హించారు. ఒ. వెంకటాపురం గ్రామానికి చెందిన దేవరెద్దును గోళ్ల వంశ స్థులు ఆలయానికి తీసుకొచ్చారు. అనంతరం శివపార్వతులను పుష్పపల్ల కిలో బాణసంచా వేడుకలు, కోలాటాలు, భజన బృందం, మంగళవాయి ద్యాల మధ్య పురవీధుల్లో ఊరేగించారు. చుట్టుపక్కల గ్రామస్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మాజీ జడ్పీటీసీ భర్త మృతికి పలువురి నివాళి

విజయపురం, మార్చి 9: మండలంలోని జంబాడలో మాజీ జడ్పీటీసీ సుజాతమ్మ భర్త విశ్వనాథరాజు శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతదేహానికి నగరి టీడీపీ అభ్యర్థి గాలి భానుప్రకాష్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శిం చారు. శ్రీహరిపురం ఎంపీటీసీ లక్ష్మీపతిరాజు, జిల్లా పంచాయతీ రాజ్ చాంబర్ అధ్యక్షుడు చుక్కా ధనుంజయయాదవ్, మండల టీడీపీ అధ్య క్షుడు రమేశ్‌రాజు, ప్రధాన కార్యదర్శి బాబుయాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రాజు, టీడీపీ నాయకులు మునిభాస్కర్‌రాజు, రవిరాజు, చంద్రశేఖర్‌రాజు, రవిరాజు సంతాపం వ్యక్తం చేశారు.